సంచలన వార్తా పత్రిక

లీడర్

SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow

www.leaderepaper.com

www.facebook.com /leaderramanamurthy/

ఆదివారం • 28 జనవరి 2018 । సంపుటి : 20 సంచిక : 181 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad



విశాఖనగర వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా సురక్షితమైన జీవితాన్ని గడపాలని కోరుతూ సత్యం జంక్షన్ వద్ద శనివారం అమెరికన్లు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఆగి వున్న వాహనాల వద్దకు వెళ్లి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. 5లో




మెడిటెక్ పరిహారం పంచేసుకున్నారు

- చక్రం తిప్పిన వేణుగోపాల్
- పంపకాల్లో ప్రవీణుడు
- అటకెక్కిన అమాత్యుని ఫిర్యాదు
- నీరుగారిన నిర్వాసితుల ఆరోపణలు

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏపీ మెడిటెక్ జోన్ నష్టపరిహారం చెల్లింపు వ్యవహారం అవకతవకల మయ మైంది. దీనిపై స్వయంగా రాష్ట్ర మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడే నిర్వాసితుల పక్షాన జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. నిర్వాసితులకు అం దాల్సిన నష్టపరిహారాన్ని పంపకాలు వేయడంలో ప్రత్యేకాధికారిగా వ్యవ హరించిన టి. వేణు గోపాల్ పాత్రపై నిర్వాసితులు స్వయంగా సిట్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై సిట్ అధికారులు సైతం నడు పూర్ భూములను స్వయంగా పరిశీలించి అంచనాలు రూపొందించి నివే దిక సిద్ధం చేశారు. ఎక్కడ నిధులు పుష్కలంగా ఉం టాయో అక్కడే తన అధికార హోదాను వెలగబెట్టడం వేణు గోపాల్‌కు వెన్నతో పెట్టి న విద్యగా రెవెన్యూ వర్గా లే చెబుతున్నాయి. నిజానికి ప్రభుత్వం భూముల నష్టపరి హారం చెల్లింపు వ్యవహారం సంబంధిత తహాశీల్దార్ల పర్యవేక్షణలోనే సాగుతుంది. కాని ఏపీ మెడిటెక్ భూ నష్టపరిహారం వ్యవ హారంలో ప్రత్యేకాధికారిగా జిల్లా కలెక్టర్ టి.వేణు గోపాల్‌ను నియమించారు. నిజానికి తహ శీల్దార్ కేడర్ అధికారిపై అదే స్థాయి అధికారిని ప్రత్యేకాధికారిగా నియమించడం పలువురిని విస్మయ పరిచింది. వడ్డించేవాడు మనవాడైతే ఎక్కడున్నా భోజనం దొరుకుతుం దన్న చందంగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమారే స్వయంగా అవక తవకల్లో ప్రవీణుడుగా పేరొందిన వేణుగోపాల్‌కు వత్తాసు పలకడం అవినీతిపై కలెక్టర్‌కున్న అతి ప్రేమను వెల్లడి చేస్తుంది. ఏపీ మెడిటెక్ జోన్‌ను దేశంలో రెండోదిగా పేర్కొని రాష్ట్ర ప్రభుత్వం ఆఘమే ఘాలపై పూర్తి చేయాలని నిర్ణయించింది. ఇందుకు ఎటువంటి న్యాయవివాదాలు తలె త్తకుండా నిర్వాసితుల మిగతా 2లో ▶

కలం ముసుగులో హంతకులు



విశాఖక్రైం,న్యూస్‌లీడర్: విశాఖ మహానగరంలో కిరాయి హంతకులు కలం ముసుగు లో పాత్రికేయు లగా చెలామణి అయిపోతుండడం సంచల నం రేకెత్తి స్తోంది. పేరుకు కొంత కాలం వాళ్లు విలేకరులుగా, పత్రికాధి పతులుగా సమజానికి పరిచయమయ్యే ప్రయత్నం చేస్తున్నా సమయం వచ్చే సరికి వాళ్ల నిజస్వరూపాలు బయటప డుతున్నాయి. స్వబుద్ధితో హత్యలకు తెగబడి పాత్రికేయ వృత్తికి తీరని మచ్చని తెస్తున్నారు. గత కొద్ది కాలం క్రితం సంచలనం రేపిన రౌడీ షీటర్ గేదెల రాజు హత్యకేసులో క్షత్రియభేరి ఎడిటర్ భూపతిరాజు శ్రీనివాసరాజు పాత్ర ఎంత కీలకమై నదో అందరికీ తెలుసు. ఏకంగా పత్రికా కార్యాలయంలోనే హత్య చేయించి సంచలనం రేకెత్తించాడు. ఇప్పుడు తాజాగా పోలీసు క్వార్టర్సు సమీపంలో ఉంటున్న పొలమరశెట్టి వెంకట రమణ అనే యోగా టీచరు హత్య వెనుక కూడా జనగోల అనే పత్రికాధిపతి హస్తం ఉన్నట్టుగా పోలీసులు గుర్తించారు. పాత్రికేయ వృత్తిలో ఉంటూ కనీస విలువలు, ధర్మం పాటించకుండా నేరాలకు తెగబడుతున్న ఇలాంటి వాళ్ల వలన యావత్ పాత్రికేయ సమాజం సిగ్గుపడాల్సి వస్తోంది.

యోగా టీచర్ దారుణహత్య

నిందితుడు ఒక పాత్రికేయుడు ?

విశాఖక్రైం (ఎన్ఏడీ), న్యూస్‌లీడర్: ప్రశాంత విశాఖ నగరంలో హత్యా సంస్కృతి వేళ్లూను కుం టోంది. ఒక ఉందం మరువక ముందే దానిని మించిపోయిన ఘోరం మరొకటి చోటు చేసు కుంది. పైగా కొన్ని హత్య కేసుల్లో సమాజం పట్ల బాధ్యతా యుతంగా వ్యవహరిం చాల్సిన పాత్రికే యుల హస్తం ఉండడం సిగ్గు చేటుగా మారిపో తోంది. నగరంలోని పోలీసు క్వార్టర్సు సమీపంలో శు క్రవారం రాత్రి చోటు చేసుకున్న యోగా టీచర్ పొల మరశెట్టి వెంకట రమణ హత్య కేసు పెనుదుమారం రేపు తోంది. పైగా ఈ హత్య కేసులో ఒక పాత్రికే యుడి హస్తం ఉన్నట్టుగా పోలీసులు ప్రాథమిక ధృవీ కరణకు రావడం మరింత సంచలనంగా మారింది. వివరాల్లోకి వెళ్తే పోలీసులు మిగతా 2లో ▶





వియాత్నాంలో యోగా టీచర్‌గా..

మృతుడు వెంకట రమణ వియత్నాంలో యోగా టీచరుగా ఉండేవాడు. ఏడాది క్రితం అతని తల్లి మరణించిన సమయంలో స్వదేశానికి విచ్చే శాడు. ఆ సమయంలోనే మృతుడికి కిలపర్తి వెంకట రమణ అనే వ్యక్తితో తగాదాలు జరి గాయి. గోపాలపట్నం పోలీసు స్టేషన్లో కేసు నమోదు కాగా పోలీసులు మృతుడి పాస్ పోర్టును సీజ్ చేశారు. దాంతో అప్పటి నుంచి అతను విశాఖలోనే ఉండిపోయాడు. అయితే కిలపర్తి వెంకటరమణ కేసు ఉపసంహరించు కునేలా కొద్ది కాలం క్రితమే రెండు లక్షల రూపాయలకు సెటిల్‌మెంట్ మిగతా 2లో ▶

కొత్తగా ఐదు పాస్‌పోర్టు సేవాకేంద్రాలు

విజయవాడ: ధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా ఐదు పాస్‌పోర్టు సేవా కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. ఇప్పటికే నెల్లూరు, కడప, కర్నూల్ లో పాస్‌పోర్టు సేవాకేంద్రాలుండగా కొత్తగా మరో ఐదు కేంద్రాలను నెలకొల్ప నున్నట్లు తెలి సింది. ఈ నూతన పాస్‌పోర్టు కార్యాలయాల్లో మొదటిగా విజ యవాడ కార్యాలయం సేవలను ప్రారంభిస్తుంది. అనంతరం గుంటూరు, ఒంగోలు, చిత్తూరు, అనంతపూర్, పట్టణాల్లో మరో రెండునెలల్లో పాస్‌పోర్టు సేవాకేంద్రాలు ఏర్పాటవుతాయి. పాస్‌పోర్టు సేవలను ప్రజల ముంగిటకు తీసుకువచ్చేందుకు వీలుగా మార్చి నెలాఖరు లోగా విజయవాడలో ప్రాంతీయ పాస్‌పోర్టు ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించినట్టు తెలుస్తోంది.

ఆఖిరి శ్వాస వరకు సీమకు అండగా ఉంటా

అనంతపురం సభలో పవన్‌కల్యాణ్



వివరాలు 2లో

జగమేమాయ!



ఐపీఎల్-2018

సొంత గడ్డకే గంభీర్, యువరాజ్



బెంగళూరు: ఐపీఎల్ 11వ సీజన్ కోసం నిర్వ హించిన వేలం ఆసక్తికరంగా కొనసాగుతోంది. ఏ ఆట గాడి కోసం ఎక్కువ వెచ్చించాలన్న పక్కా ప్రణాళికతో వచ్చి న ఫ్రాంఛైజీలు ఆచితూచి అడుగులు వేస్తున్నాయి. సిక్సర్ల హీరో యువరాజ్ సింగ్‌ను హైదరాబాద్ వదిలేసింది. కనీస ధర రూ.2కోట్లతో యువీని పంజాబ్ దక్కించుకుంది. ప్లేయర్ రిటెన్షన్‌లో గౌతం గంభీర్‌ను అట్టిపెట్టుకోకపోవ డంతో కోల్‌కతా అతడ్ని వదిలేస్తుందనే వార్తలొచ్చాయి. అదే నిజం చేస్తూ ఈ రోజు వేలంలో మిగతా 2లో ▶

సొంత గడ్డకే గంభీర్, యువరాజ్

(మొదటిపేజీ తరువాయి)

కోల్‌కతా అతడి కోసం ఆర్‌టీఎం వాడలేదు. దీంతో రూ.2.8కోట్లకు ఢిల్లీ డేర్‌డెవిల్స్ గంభీర్‌ను సొంతం చేసుకుంది. మ్యాక్స్‌వెల్, రవిచంద్రన్ అశ్విన్, స్టోక్స్, మిచెల్ స్టార్క్ కోసం ఫ్రాంఛైజీలు పోటీ పడ్డాయి. గత ఏడాది కింగ్స్ ఎలెవన్ పంజాబ్‌కు ఆడిన మ్యాక్స్‌వెల్ కోసం ఢిల్లీ -హైదరాబాద్ నువ్వా నేనా అన్నట్లు పోటీ పడ్డాయి. రూ.9కోట్ల వద్ద హైదరాబాద్ వేలం నుంచి తప్పు కుంది. అలాగే రైట్ టు మ్యాచ్ కార్డును పంజాబ్ మ్యాక్స్‌వెల్ కోసం ఉపయోగించలేదు. దీంతో రూ.9కోట్లకు ఢిల్లీ డేర్‌డెవిల్స్ అతన్ని సొంతం చేసుకుంది.

ఇప్పటి వరకు జరిగిన వేలంలో ఏ ఆటగాడు ఎంతకు అమ్ముడుపోయాడో చూద్దాం.

- శిఖర్ ధావన్ - సన్‌రైజర్స్ హైదరాబాద్-రూ.5.2 కోట్లు
- రవిచంద్రన్ అశ్విన్ - కింగ్స్ ఎలెవన్ పంజాబ్ - రూ.7.6 కోట్లు
- కీరన్ పొలార్డ్ - ముంబయి ఇండియన్స్ - రూ.5.4 కోట్లు
- బెన్ స్టోక్స్ - రాజస్థాన్ రాయల్స్ - రూ.12.5 కోట్లు
- డూప్లెసిస్ - చెన్నై సూపర్ కింగ్స్ - రూ.1.6కోట్లు
- అజింక్య రహానె - రాజస్థాన్ రాయల్స్ - రూ.4 కోట్లు
- మిచెల్ స్టార్క్ - కోల్‌కతా నైట్ రైడర్స్ - రూ.9.4 కోట్లు
- హర్భజన్ సింగ్ - చెన్నై సూపర్ కింగ్స్ - రూ.2 కోట్లు
- షకీబ్ అల్ హాసన్ - సన్‌రైజర్స్ హైదరాబాద్ - రూ.2 కోట్లు
- మ్యాక్స్‌వెల్ - ఢిల్లీ డేర్‌డెవిల్స్ - రూ.9 కోట్లు
- గౌతం గంభీర్ - ఢిల్లీ డేర్‌డెవిల్స్ - రూ. 2.8 కోట్లు
- డ్వేన్ బ్రావో - చెన్నై సూపర్ కింగ్స్ - రూ.6.4కోట్లు
- కేన్ విలియమ్సన్ - సన్‌రైజర్స్ హైదరాబాద్ - రూ.3కోట్లు
- యువరాజ్ సింగ్ - కింగ్స్ ఎలెవన్ పంజాబ్ - రూ.2 కోట్లు

ఇప్పటి వరకు జరిగిన వేలంలో వెస్టిండీస్ ఆటగాడు క్రిస్ గేల్, ఇంగ్లాండ్ సారథి జో రూట్ కోసం ఏ ఫ్రాంఛైజీ కూడా ఆసక్తి కనబరచడం గమనార్హం.



కొణతాల రైలు దీక్షకు అఖిలపక్ష నేతల మద్దతు

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: రాష్ట్ర మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి, గిరిజన యూనివర్సిటీ, హెల్త్ కార్డులు ఏర్పాటు చేయుట, పోలవరం నిధులు, ఎయిమ్స్ హాస్పటల్ తరహాలో అభివృద్ధి చేయాలని, రైల్వేజోన్ సాధన,హైకోర్టుబెంచ్ ఏర్పాటు తదితర అంశాల సాధనకై విశాఖనుంచి ఢిల్లీ వరకూ రైలుయాత్ర ప్రారంభించారు. శనివారం ఉదయం 8.30గంటలకు విశాఖనుంచి ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీ పయనమయ్యారు. ఆదివారం సాయంత్రం 6.30గంటలకు ఢిల్లీచేరుకుంటారు. ఈ ప్రయాణంలో సుమారు 100మంది కార్యకర్తలు,నేతలు,అభిమానులు పాల్గొనగా కొణతాలతోపాటు చిత్తూరు,శ్రీకాకుళం మాజీఎంపీలు జ్ఞానేంద్రరెడ్డి,కణితి విశ్వనాథం, లోక్‌సత్తా రాష్ట్రఅధ్యక్షుడు బీశెట్టి బాబ్జీ 48 గంటల పాటు నిరాహారదీక్ష లో పాల్గొంటున్నారు.సోమవారం ఉదయం 8.30 గంటలకు దీక్ష ముగిసిన అనంతరం ఢిల్లీ రాజ్‌ఘాట్‌లో గాంధీవిగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం పార్లమెంటుకు చేరు కుంటారు. పలువురు కేంద్రమంత్రులు,నేతలు,అధికారులను కలిసి ఉత్త రాంధ్రా హామీలను నెరవేర్చమని వినతిపత్రాలు ఇచ్చి స్థానిక సమస్యలు వివరిస్తారు. ఈకార్యక్రమంలో సీపీఎంనేత నర్సింగరావు,సీపీఐ నారాయణ,కాంగ్రెస్ నాయకులు ద్రోణంరాజుశ్రీనివాస్,బెహరా భాస్కరరావు,ఐఎన్‌టీయూసీ మంత్రి రాజశేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆఖరి శ్వాస వరకు సీమకు అండగా ఉంటా

అనంతపురం : రాయలసీమ పట్ల తనకు ఉన్న ప్రేమను తెలియజేసేం దుకు అనంతపురంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. 'చలోరే.. చలోరే' కార్యక్రమంలో భాగంగా పవన్ కల్యాణ్ అనంతపురం జిల్లాలో పర్యటించారు. అనంతపురంలోని గుత్తి రహదారిలో జనసేన పార్టీ కార్యాలయానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజలు తనపై చూపు తున్న ప్రేమను జీవితంలో మరచిపోలేనని అన్నారు. త్రికరణ శుద్ధిగా ప్రజాసమస్యలపై పోరాటం చేయాలని పేర్కొన్నారు. పవన్ ప్రసంగం ఆయన మాటల్లోనే.. 'సినిమాల్లో రాకముందు నేను రైతును.. రైతు కష్టాలు నాకు తెలుసు. యువత ఆశయాలు తెలుసు.. ఆడపడచుల బాధలూ తెలుసు. మీ ఇంట్లో ఒక సభ్యుడిగా ఇక్కడకు వచ్చా. నాకు అండగా నిలిస్తే చాలు.. నా శక్తి మేరకు కృషి చేస్తా. త్రికరణశుద్ధిగా రాయలసీమ నేల కోసం పనిచేస్తా. ఆంధ్రప్రదేశ్‌కు నేను అండగా ఉంటానని మీరు భావిస్తే బలంగా ఓటు వేయండి. మీరు ఓటు వేసినా.. వేయకపోయినా నా పోరాటం కొనసాగిస్తా.'

'నాకు రాయలసీమ నేల అంటే ఫ్యాక్షనిజం కనిపించదు.. సీమ ఆట, పాట మాత్రమే కనిపిస్తాయి. నా ఆఖరి శ్వాస వరకు రాయలసీమ నేలకు అండగా ఉంటా. సీమ అంటే కరవు నేల కాదు.. సస్యశ్యామల నేల అనేవరకూ పనిచేస్తా. వీధులపైకి వచ్చి పోరాటాలు చేసి ప్రజల విలువైన కాలాన్ని వృథా చేయను. ప్రజాసమస్యలపై పోరాటం చేసేందుకు రాజకీయ పార్టీలు ఉంటాయి. తప్పనిసరి పరిస్థితుల్లోనే వీధులపైకి వస్తా. రాయలసీమ సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధం.'

'నాపై ఎంతమంది దాడి చేసినా భయపడను. ప్రజల అండ ఉంటే ఎంతవరకైనా పోరాడతా. నాపై ఎన్ని ఒత్తిళ్లు తెచ్చి.. జైల్లో పెట్టినా వెనుకాడను. నేను నమ్మేది యువరక్తాన్నే. 2019 ఎన్నికల్లో ఎలాంటి మార్పులు తీసుకొస్తామో బలంగా చాటాలి.' అని పవన్ అన్నారు.

ఏయూ వీసీకి ఆటోమిషన్ కమిటీ నివేదిక

ఏయూ, న్యూస్‌లీడర్: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆటోమేషన్‌కు నియమించిన కమిటీ తమ నివేదికను వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగే శ్వర రావుకు అందజేశారు. ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఆచార్య ఎల్.డి సుధాకర్ బాబులతో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీని వర్సిటీ వీసీ గతంలో నియమించారు. ఈ కమిటీ గత రెండు నెలలుగా వర్సిటీలో విస్తృతంగా అధ్యయనం జరిపి తమ నివేదికను వర్సిటీ వీసీకి అందజేసింది. ప్రస్తుతం ఉన్న వర్సిటీ కంప్యూటర్ వ్యవస్థ, 21 దశాబ్ద అవసరాలకు అనుగుణంగా నూతన కంప్యూ టర్ వ్యవస్థను ఏర్పరచుకోవడానికి కావలసిన ప్రాధాన్యతలు, సూచనలను ఈ కమిటీ వివరించింది. వీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసే డాష్‌బోర్డ్‌కు అనుసంధానం చేస్తూ అన్ని వ్యవస్థలను సమ్మిళితం చేసే విధంగా ప్రత్యేక ఇఆర్‌పి వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు.

విశాఖ విమానాశ్రయంలో ఉబర్ డ్రైవర్ల నిరసన

ఎస్.ఏ.డీ, న్యూస్ లీడర్: విశాఖ విమానా శ్రయంలో ఉబర్ డ్రైవర్లు తమ డిమాండ్లు పరిష్క రించాలంటూ శనివారం నిరసన వ్యక్తం చేశారు .విశాఖలో ను ఉబర్ ప్రారంభించినప్పటి నుంచి కమీషన్లు సరిగా అవటంలేదు ప్రారంభం నుంచి అటు కష్టమర్లకు ఇటు వాహన యజమానులకు ఓవరాల్ అన్యాయం చేసారని ఈ సందర్భంగా వాహన యజమానులు పేర్కొన్నారు . లక్షల రూపా యలు బ్యాంకుల నుండి ఋణములు తీసుకుని, నెలసరి



వాయిదా పద్ధతులు కట్టుకొనలేక , వాహనాలు కొనుక్కొని , ఈ రోజు మా బతుకులు రోడ్డున పడ్డాయని ఆవేదన అర్ధం చేశారు .కిలో మీటర్ కు 6 రూపాయలు ఉబర్ డ్రైవర్కు ఓవర్ యజమాని చెల్లిస్తున్నారు కానీ ప్రస్తుత ఉన్న పరిస్థి తుల్లో చమురు ధరలు అధికమవడం వల్ల బ్రతుకు జీవనము భారమవుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు .ఓవర్ యాజమాన్యం తమ డిమాండ్లు పరిష్కరించనంత వరకు, నిరసన వ్యక్తం చేస్తామని పేర్కొన్నారు .

పరిహారం పంచేసుకున్నారు

(మొదటి పేజీ తరువాయి)

గుర్తింపు ఆధారంగా చెల్లింపులు జరిపేందుకు నిర్ణయించింది. నిజానికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లింపుల వ్యవహారంలో అశాస్త్రీయమైన విధానాన్ని అనుసరించిందన్న ఆరోపణలున్నాయి. ఎటువంటి ఆక్రమణను నిర్ధారించే ఆధారాలు చూపక పోయినా రెవెన్యూ అధికారులు నిర్వహించిన సర్వేలో నమోదు అయితే నష్టపరిహారానికి అర్హుడుగా పేర్కొన్నారు. దీంతో నిజమైన నిర్వాసితుల ముసుగులో రాజకీయ నిర్వాసితులు వచ్చి చేరారు. జిల్లాకు చెందిన మంత్రి అనుచర గణం ఇక్కడ అవినీతి గంట మోగించారు. ఈ మొత్తం వ్యవహారంలో అప్పట్లో మంత్రి అనుచరునిగా చెప్పుకుంటున్న పాత కర్ణంవాని పాలెంనకు చెందిన రియల్టర్‌పై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి అక్రమ ఒప్పంద పత్రాలను సైతం స్వాధీనం చేసుకొని కోర్టుకు సమర్పించారు. అయినా వీరికి నష్టపరిహారం లో వాటాలు చేరిపోయాయి. దీనికి ప్రత్యేకాధికారి వేణుగోపాల్ నేతృత్వం వహించినట్టు నిర్వాసితుల నాయకుడు జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్ ద్వారా ఫిర్యాదు చేశాడు. అలాగే సిట్ అధికారులకు సయితం ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదులు వెల్లువెత్తడంతో స్వయంగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమారే ప్రత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అవకతవకలు జరగలేదని వివరణ ఇచ్చారు. కలెక్టర్ ఆశీస్సులు మెండుగా ఉన్న తహశీల్దార్ వేణుగోపాల్ రెచ్చిపోయాడు. నడుపూర్ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 176, 480లలో 104.88 ఎకరాల భూమిని అతుకుబడి చేసిన భూమిగా చూపి చెల్లింపులు జరిపారు. అలాగే 186.13ఎకరాలు ప్రభుత్వ భూమిగా పేర్కొన్నారు. మొత్తం 270ఎకరాల్లో ఏపీ మెడిటెక్ పార్కు నిర్మితమవుతుండగా ఎస్టీపిసి 70.97 ఎకరాలు, జిరాయితీ భూమి 41.66ఎకరాలుగా పేర్కొన్నారు. సింహాభాగం భూమి అసైన్డ్, ప్రభుత్వ భూమి కావడంతో కోట్ల నష్టపరిహారం నిర్వాసితులకు చెల్లించారు. ఇందులో 3కోట్ల రూపాయలు మేర కమీషన్ల రూపేణ అధికారులకు, వారి నకిలీ నిర్వాసితులకు చేరిపోయిందని నిర్వాసితులు ఆరోపించడంతో ఈ విషయంలో తగు దర్యాప్తు జరిపి నిజాలను నిగ్గు తేల్చాలని మంత్రి మంత్రి అయ్యన్నపాత్రుడు నిర్వాసితుల పక్షాన కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును అటకెక్కించి ఏక పక్షంగా తహశీల్దార్ వేణుగోపాల్‌కు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ క్లీన్ చిట్ ఇచ్చేశారు. భూమిపై హక్కులేని నిర్వాసితుల నుంచి కౌలు రైతులుగా చూపడంలోనే అవినీతి రాజ్యమేలినట్టు వస్తున్న ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరిపితే నిజాలు నిగ్గుతేలుతాయంటున్నారు. నకిలీ నిర్వాసితులకు నష్టపరిహారం అందించడంతో రాష్ట్ర ప్రభుత్వానికి భారీగానే గండి పడింది. నిజమైన నిర్వాసితుల దృష్టిలో ప్రభుత్వం అప్రతిష్టపాలగాక తప్పలేదు. ప్రత్యేకాధికారిని నియమించి కలెక్టర్ సాధించిన ప్రగతి ఇదే మరి.

యోగా టీచర్ దారుణ హత్య

(మొదటిపేజీ తరువాయి)

చెబుతున్న ప్రకారం యోగా టీచరు వెంకటరమణ మర్రిపాలెం పోలీసు స్క్వార్టర్ సమీపంలో నివాసం ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి పది గంటల సమ యంలో ఇద్దరు వ్యక్తులు అతని ఇంటికి వచ్చి మాట్లాడే పని ఉందని చెప్పి ఇంటికి కూతవేటు దూరంలో తీసుకు వెళ్లారు. అక్కడకు తీసుకెళ్లిన వెంటనే మారణాయుధాలతో దాడి చేసి అతిక్రూరం గా చంపేశారు. మృతుడు రమణకు ఇద్దరు భార్యలు. వారిలో ఒకరు సత్యవేణి కాగా ఇంకొకరు పద్మ. సత్యవేణి ఇటీవలే విడాకులు తీసుకుని లక్ష్మీపురంలో నివాసం ఉంటోంది. సత్యవేణికి ఒక కుమారుడు. ప్రస్తుతం వెంకట రమణతో సహజీవనం చేస్తున్న పద్మ కూడా యోగ ఉపాధ్యాయిని. ఇద్దరిదీ ఒకే వృత్తి కావడంతో వాళ్ల మధ్య ఏర్పడిన సాన్నిహిత్యం శారీరక బంధానికి దారి తీసింది. ఈ క్రమంలోనే వాళ్లకి ఒక బాబు కూడా పుట్టాడు. అలాగే ఏడాది క్రితం పద్మ తన భర్తకు విడాకులు ఇచ్చి వెంకట రమణతోనే ఉంటోంది.

వియత్నాంలో యోగా టీచర్‌గా..

జరిగింది. ఇంతలోనే హత్య జరగడం తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. కిలపర్తి వెంకట రమణ ప్రస్తుతం 'జనగోల' అనే పత్రికలో బ్యూరో చీఫ్‌గా పని చేస్తున్నాడు. అతడే ఈ హత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు అనుమానిస్తు న్నారు. ఎందుకంటే ఈ వెంకట రమణ కుమారుడు ప్రస్తుతం వియత్నాంలో యోగా టీచరుగా ఉన్నాడు. కేసు వాపసు తర్వాత మృతుడు వెంకట రమణ తిరిగి పాస్‌పోర్టు తీసుకుని వియత్నాంకు వెళ్తే తన కుమారుడి జీవనోపాధి దెబ్బతింటుందనే భయంతోనే హత్య కు తెగబడి ఉంటాడని అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ఈ కేసుకు సంబంధించి పోలీసులు ఈ సరికే సీసీ టీవీ ఫుటేజీలు సేకరిం చారు. దాని ఆధారంగా నలుగురు వ్యక్తులు కలిసి హత్య చేసినట్టుగా వారు గుర్తించారు. ఎయిర్పోర్ట్ జోన్ ఏసీపీ లంకా అర్జున్, సిఐ మళ్ల శేషు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వెంకట రమణపై గతంలో కేసులు..

ప్రస్తుతం పోలీసులు నిందితుడిగా అనుమానిస్తున్న జనగోల బ్యూరోచీఫ్ కిలపర్తి వెంకట రమణపై గతంలో పలు పోలీసు కేసులు ఉన్నాయి. గోపాలపట్నం, ఫోర్త్ టౌన్, పెందుర్తి పోలీసు స్టేషన్లలో ఆయనపై కేసులు ఉన్నాయి. అంటే స్వతహాగానే అతడు నేరప్రవృత్తిని కలిగి ఉన్నట్టుగా తెలుస్తోంది. ఇలా నేరప్రవృత్తి కలిగిన వారు సమాజంలో పాత్రికేయులుగా చెలామణి కావడం, సమయం వచ్చినప్పుడు వికృత రూపం ప్రదర్శించడం పరిపాటిగా మారిపోతోంది. ఇటీవల సంచలనం రేపిన రౌడీ షీటర్ గేదెల రాజు హత్య కేసులో క్షత్రియభేరి పత్రిక ఎడిటర్ భూపతిరాజు శ్రీనివాసరాజు పాత్ర అందరికీ తెలిసిందే. ఏకంగా పత్రికా కార్యాలయంలోనే గేదెల రాజును హత్య చేయించి సంచలనం సృష్టించాడు.ఇప్పుడు తాజాగా పాత్రికేయ వృత్తిలో ఉన్న వెంకట రమణ ఇంకో హత్యకు తెగబడడం పాత్రికేయ సమాజాన్ని తలెత్తుకోనీయకుండా చేస్తోంది.

ఆర్థిక లావాదేవీలా.. వివాహేతర సంబంధమా కారణం ?

యోగా టీచర్ వెంకట రమణ హత్యకు ఆర్థిక లావాదేవీలే కారణం అయి ఉంటాయని పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసు కేసు రాజీ విషయంలో రెండు లక్షల రూపాయల ఒప్పందంతో పాటుగా మరికొన్ని ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో హత్య జరిగి ఉంటుందనే సందేహం వ్యక్తమవుతోంది. అలాగే వివాహేతర సంబంధాలు కూడా కారణమై ఉండవచ్చనే అనుమానాలు వినిపిస్తున్నాయి.

8న పల్స్ పోలియోను విజయవంతం చేయండి

విజయనగరం,న్యూస్‌లీడర్: పల్స్ పోలియోను విజయవంతం చేయడానికి అందరూ సహకారం అందించాలని జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ సి. పద్మజ పిలుపునిచ్చారు. ఈ నెల 28వ తేదీన జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. శనివారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ 2 లక్షల 41వేల మంది ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి సిద్ధంగా వున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 1600 బూత్‌లు, 3200 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 160 మంది సూపర్‌వైజర్లు, 73 మొబైల్ టీమ్‌లు, 44 ట్రాన్సిట్ టీమ్‌లు సేవలందిస్తాయన్నారు. డిశంబర్ 27వ తేదిన 3 లక్షల 40 వేల డోసులకు జిల్లాకు వచ్చాయన్నారు. అన్ని రద్దీ ప్రదేశాల్లో ఏర్పాటు చేశామన్నారు. ఒక కోటి 17 లక్షల 86 వేల గృహాలను సందర్శించి పోలియో చుక్కలు వేస్తామని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల 75 వేల 680 డోసులు సరఫరా చేశామన్నారు. ఈ సమావేశంలో డీఐఓ డాక్టర్ కిశోర్‌కుమార్, యునిసెఫ్ కన్సల్టెంట్, జిల్లా మాస్ మీడియా అధికారి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ
విశాఖపట్నం
ఆదివారం 28-1-2018

31న స్ఫూర్తి హోమియో వైద్య శిబిరం

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: గత పదేళ్లుగా హోమియో వైద్య సేవలందిస్తున్న స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గతం మాదిరి గానే ఈ నెల 31న కూడా ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు కార్య నిర్వాహక ధర్మకర్త నీలి జగదీశ్ తెలిపారు. స్ఫూర్తి సేవా సదన్ భవనంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఈ శిబిరం నడుస్తుంద న్నారు. ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ బి.వి. భాస్కర్ రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తారని చెప్పారు. నగర ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్వచ్ఛంద సంస్థలను ఆదర్శప్రాయంగా తీసుకోవాలి

జీవీఎంసీ అదనపు కమిషనర్ జీవీవీఎస్‌మూర్తి

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: స్వచ్ఛంధ సంస్థలను ఆదర్శ ప్రాయంగా తీసుకోవాలని జివిఎంసి అదనపు కమిషనర్ జి.వి.వి.ఎస్.మూర్తి అన్నారు. ఈమేరకు గ్రేటర్ విశాఖ 40 వ వార్డు పరిధి సాయినగర్ వద్ద హెల్పింగ్ హేండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన ఈసందర్భంగా మాట్లడుతూ సమాజ సేవలో స్వచ్ఛంధ సంస్థలు పాత్రా ఎంతో కీలకంగా వుండన్నారు. అనంతరం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అంతకు ముందు కార్యక్రమంలో పాల్గొన్న అన్నమయ్య 12వతరం వారసులు శ్రీ తాళ్ల పాక హరినారాయణా చార్యులు స్వామివారు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి హెల్పింగ్ హేండ్స్ చారిటబుల్ ట్రస్ట్ లోగో అవిష్కరించారు. అనంతరం పేద ప్రజలకు నిత్యవసర వస్తులు, దుప్పట్లు పంపిణీ చేసారు. కార్యక్రమాన్ని ట్రస్ట్ ఫౌండర్ కర్రి శేషగిరిరావు పర్యవేక్షించారు. కార్యక్రమంలో నాగార్జున యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్, కన్వీనర్, స్వచ్ఛ విశాఖ బ్రాండ్ అంబాసిడర్స్ బాల మోహన్‌దాస్, చైతన్య స్రవంతి ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు షిరీన్ రెహ్మాన్, ప్రథమ హాస్పటల్ అధినేత


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న తాళ్ల పాక హరినారాయణ తదితరులు

పి.విశ్వేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు ఉదయ్ షిరినామె, లీడర్ దినపత్రిక అధినేత వి.వి.రమణమూర్తి, లయన్స్ క్లబ్ కార్యదర్శి మేడూరి ప్రసాదరావు, స్వచ్ఛ విశాఖ బ్రాండ్ అంబాసిడర్ జీజావలస రాజు, జివిఎంసి జోన్-4 కమిషనర్ ఎస్.రమణమూర్తి, సహాయక వైద్యధికారి మురళీ మోహన్, వైద్యధికారి సి.హెచ్ మురళీ మోహన్ స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శారదాపీఠంలో ముగిసిన వార్షికోత్సవాలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖ శ్రీ శారదాపీఠంలో వార్షిక ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. నాలుగు రోజులపాటు విశేష కార్యక్రమాలు జరిగాయి.ఈ రోజు వుదయం 6 గంటలకు విశేష పంచామృతాభిషేకం శారదాదేవికి జరిపారు . అనంతరం ఎజుర్వేద సంహిత యాగము ,వనదుర్గ యగం శరౌతా సభ , విశేష స్వర్ణకంకణ ధారణ , పండితపురస్కారం, మహాపూర్ణాహుతితో కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా సరదాపీఠాధిపతి శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి మాట్లడుతూ, శ్రీశారదాపీఠం స్థాపించిన నాటినుంచి హిందూ సంప్రదాయాలకు, ఆచారాలకు పెద్దపీట వేస్తూ, అనేకకార్యక్రమాలు చేపడుతోందని, ఆది శంకరాచార్యుల వారి స్ఫూర్తితో అనేక , యాగాలను, విశేష కార్యక్రమాలను చేపట్టడంజరుగుతోందన్నారు. వీటితోపాటు, పండితసత్కారాలు కూడాచేయడం, హోమాలవలన దేశంలో శాంతి నెలకొల్పే దిశగా ప్రయత్నిస్తున్నామని అన్నారు .


హోమం నిర్వహిస్తున్న శ్రీ శారదాపీఠధిపతులు, వేదపండితులు

రెండోరోజుకు చేరిన చెస్ పోటీలు



విశాఖసిటీ,న్యూస్‌లీడర్: గురుకుల్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో జిల్లాపరిషత్ కార్యాలయం ఆవరణలో మూడురోజులపాటు జరుగుతున్న బిలో 1600 రేటింగ్ చెస్‌పోటీలు శనివారానికి రెండోరోజుకు చేరుకున్నాయి.192 టేబుల్ల పై 384 మంది పోటీలో పాల్గొన్నారు.పాల్గొన్న ప్రతి ఒక్కరూ మూడురోజులపోటీల్లో పాల్గొనాల్సివుంటుంది.ప్రతిఒక్కరూ తొమ్మిది రౌండ్లలో ఆడి అతిఎక్కువపాయింట్లు సాధించిన వారిని చాంపియన్‌గా నిర్ణయిస్తారు. పాయింట్ల వారిగా విజేతలను ప్రకటించి వారికి నగదుబహుమతి, మెమోంటో, ప్రశంస పత్రం అందిస్తారు.మొదటి బహుమతి రూ.22000, రెండవ బహుమతి రూ.14000, మూడవబహుమతి రూ.10000గా నిర్ణయించారు. మొత్తం అన్ని కేటగిరీలకు కలిపి రెండులక్షల రూపాయిలు నగదు బహుమతులుగా విజేతలకు ఇస్తున్నామని సంస్థఅధ్యక్షుడు శీలా రమేష్ తెలిపారు. కార్యక్రమ నిర్వాహణకు ఆరులక్షలరూపాయిలుఖర్చు అవుతోందని, ప్రవేశరుసుం రూపంలో మూడు లక్షల80వేల వరకు వసూలైందని, మిగతా నగదు సంస్థ ఖర్చు చేస్తుందన్నారు. దాతలు చేయూతనిస్తే మరిన్ని పోటీలు నిర్వహిస్తామన్నారు.ఆదివారం ముగింపుకార్యక్రమానికి సీపీ యోగానంద్ ని ఆహ్వానించామన్నారు.

పనిచేతకాకపోతే వెళ్ళిపొండి

- స్మార్ట్‌సిటీ అంటే సీఎం తిరగే రూటు మాత్రమే కాదు
- మురికివాడలపై దృష్టి సారించండి
- జీవిఎంసీ కమిషనర్‌పై ఎమ్మెల్యే వాసుపల్లి ఆగ్రహం


ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వాసుపల్లి

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: విశాఖలో వున్న సమస్యను వదిలి సిఎం వచ్చిన రూట్ మాత్రమే అభివృద్ధి చేసి చేతులు దులుపుకుందామంటే అవ్వదని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయాలంటే మురికివాడాలపై దృష్టిసారించాలని, చేతకాకపోతే బదిలీ చేయించుకుని వెళ్ళిపోవాలని జీవిఎంసీ కమిషనర్ హరినారాయణ్ పై దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే, టీడీపీ నగర అధ్యక్షుడు వాసుపల్లి గణేష్‌కుమార్ మండిపడ్డారు. జీవిఎంసీ 29వ వార్డులో వున్న సమస్యలపై పరిశీలించడానికి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. కమిషనర్ గారు అంతబాగుంది, నంబర్‌వన్ సిటీ అయిపోయింది..., ఢిల్లీకి వెళ్ళాం అవార్డులుతెచ్చాం, అని భుజాలు ఎగరవేస్తే కుదరదని మండిపడ్డారు. మురికివాడాల్లోకి వెళ్ళాలి. అక్క మౌలికవసతులు కల్పించాలన్నారు. రోడ్లు, డ్రైనేజీ, దోమల నివారణ, స్వచ్చత కల్పించడం వంటివి చేయాలన్నారు.పెద్ద పెద్ద అపార్టుమెంట్‌లు కట్టినచోట యూజీడీ లైన్లు వేసి మురికివాడ ప్రాంతాలైన 29, 30 తదితర మురికివాడల్లో వదిలివేశారు. అనేక సార్లు జీవిఎంసీ కమిషనర్, యూజీడీ అధికారులు దృష్టికి తీసుకువెళ్ళినా ఫలితం శూన్యమన్నారు. సుమారు 600 కోట్లు ఖర్చు చేశారు కాని వారికి స్లమ్స్ కనపించలేదు. ఇంటింటికి తెలుగుదేశంలో చెప్పాం...హుదూద్ తుఫాన్‌లో దాకలిగెడ్డలో షెడ్ పడిపోయింది. దీనిపై అనేక సార్లు ఫిర్యాదు చేశాం కాని పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికి షెడ్ నిర్మించలేదు. కంటికికనిపించేవి చేసేసి చేతులు దులుపుకుంటే సరికాదు, మురికివాడల్లో కూడా అభివృద్ధి జరగాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి ఇంటికి కొళాయిలు నిర్మించాలని ఆదేశించారు. కాని ఇప్పటికి దానిపై స్పందన లేదు, చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. మురికివాడాల అభివృద్ధికి జన్మభూమి కమిటీ సభ్యులు, జీవిఎంసీ అధికారులుతో ప్రతి బుధవారం, శనివారాల్లో పర్యటిస్తున్నామన్నారు. సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేస్తామని తెలిపారు.

28న సంక్షేమ పథకాలపై అవగాహన


అవగాహన సదస్సులో సంఘ సభ్యులు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: బీఆర్ అంబేద్కర్ భవన్ రామాటాకీస్ వద్ద రాష్ట్ర బీసీ కులాల సమైఖ్య సంక్షేమ సంఘం అధ్యక్షులు దువ్వారపు రామారావు అధ్వర్యంలో అవగాహన సదస్సు శనివారం జరిగింది. మధ్యాహ్నం 2 గంటలనుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్దనుంచి సుమారు 36 కుల సంఘాలు వారు వారి వారి ఐక్యత చాటుతూ ర్యాలీగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనానికి చేరుకుంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు, ఎంబిసి కులాలకు అభివృద్ధికి చేపడుతున్న సంక్షేమ ఫలాలు ఏ విధంగా సద్వినియోగంపై అవగాహన కలిగించాలో ఈ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు దువ్వారపు రామారావు, సభా చైర్మన్ తుమ్మిడి రామ్‌కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు కట్టా మల్లేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు పెదపాటి గోవిందరావు, పొన్నాడ మోహన్‌రావు, సీనియర్ బీసీ నాయకులు అలుగాజు జగన్నాథరావు, పోలవరపు అప్పారావు, సింగుపల్లి అమ్మోరు, ఉప్పు మీరా, చిత్రాడ అప్పారావు, కన్న ప్రసాద్, అనపర్తి సత్యనారాయణరావు, రాజారావు, పిస్సింటి ఆదిమూర్తి, దేవగుప్తా రమేష్, ఎన్ కనకమహాలక్ష్మి, పద్మ, పెదపాటి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

మగువ అందం ఆభరణాలతోనే సాధ్యం

శోభనాస్మృతి



విశాఖసిటీ, న్యూస్‌లీడర్: అందానికి చిరునామా మహిళ అయితే అమగువకు నగలుతోనే అందం వస్తుందని జిల్లాకలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సతీమణి శోభనాస్మృతి అన్నారు. శనివారం స్థానిక నోవాటెల్ హోటల్లో యునైటెడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో యుఐడి జ్యూయలరీ ఎక్స్‌పో ప్రదర్శన ఏర్పాటు చేశారు. మూడురోజులపాటు జరిగే ఈప్రదర్శనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ పాశ్చాత్య దేశాల వారికంటే భారతీయ మహిళలకు బంగారు, వజ్రాల ఆభరణాలపై మక్కువ ఎక్కువన్నారు. విశాఖ కేంద్రంగా అదునాతన మోడల్స్‌లో తయారుచేసిన నగలను విశాఖవాసులకు అందించడానికి ఏర్పాటు చేసిన ఎగ్జిభిషన్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రాజెక్టు డైరెక్టర్ వికె మనోజ్ కుమార్ మాట్లాడుతూ వాణిజ్య ప్రదర్శనలు ఈవెంట్లు నిర్వహించడంలో తమ సంస్థకు 20 సంవత్సరాల అనుభవం వుందన్నారు. ఈఎగ్జిభిషన్ ప్రవేశ రుసుం కేవలం రూ.20 పెట్టామన్నారు. అన్ని వయసుల మహిళలు, పురుషులు, పిల్లలకు కావలిసిన అన్నిరకాల జ్యూయలరీ కలెక్షన్‌ప్రదర్శనలో వుంచామన్నారు. దేశవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన 35 కంపెనీల ఉత్పత్తులను ప్రదర్శనలో వుంచారన్నారు. బంగారు, వెండి, వజ్రాల ఆభరణాలు ఎగ్జిబిషన్‌లో వున్నాయని విశాఖ వాసులంతా సందర్శించాలన్నారు. శ్రీ సాయికృష్ణ జ్యూయలరీ హైదరాబాద్, యూట్ జ్యూయలరీ ముంబై, ట్రెడిషన్స్ జ్యూయలరీ కలకత్తా వంటి ప్రముఖకంపెనీలు స్టాల్స్ ఏర్పాటుచేశారు.

ఆకట్టుకున్న చిత్ర ప్రదర్శన



ఏయూ, న్యూస్ లీడర్ : గాత్రం, గిటార్, వయోలిన్ మ్యాస్ట్రో వంటివి ప్రత్యేక సందర్భానికి, సన్నివేశాన్ని ప్రతిబింబిస్తూ వేసే చిత్ర లేఖనంగా చెప్పవచ్చునని శ్రీ ద్వారం దుర్గా ప్రసాదరావు అన్నారు. అందమైన 39వయోలిన్ మ్యాస్ట్రో చిత్రలేఖనాల మెమొంటో ఈవెంట్‌ను విశాఖ బీచ్ రోడ్డులోని విశాఖ మ్యుజియంలో నిర్వహించారు.శ్రీ ద్వారం దుర్గా ప్రసాదరావు మరియు మిత్ర బృందంతో సంయుక్తంగా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానసిక వైద్యులు డా. జానర్ధనరావు (లండన్) విచ్చే శారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లా డుతూ నేటి తంత్రీవాద్యమైన వయోలిన్ వంటి వాయి ద్యాల పాత తరపు నమూనాలన్నారు. అంతే గాకుండా అనేక రకాల హార్ప్‌లు, లైర్, వీణ వంటివి వర్ణించబడ్డాయన్నారు. అన్ని సంగీత వాద్య పరికరాల్లా గానే మంచి వయొలిన్ విద్వాంసులు కావడానికి 5 సంవత్సరాల సాధన అవసరమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సందర్శకులు, వయొలిన్ మ్యాస్ట్రో కళాకా రులు, చిత్రలేఖ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

30న సత్యాగ్రహాన్ని విజయవంతం చేయండి

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్. నర్సింగరావు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: వివిధ కార్మిక సంఘాలు, ఉద్యోగ ఫెడరేషన్‌లు సంయుక్త ఆధ్వర్యంలో దేశవ్యాప్త పిలుపు మేరకు ఈనెల 30న జరిగే సత్యాగ్రహం కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియూ రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్. నర్సింగరావు కోరారు. శనివారం విశాఖ పౌరగ్రంథాలయంలో అఖిలపక్ష కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలుపై జైల్ భరో సదస్సును నిర్వహించారు. ఈ మేరకు నర్సింగరావు మాట్లాడుతూ సఐటియూ, ఎఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్‌యంఎస్, వైఎస్‌ఆర్‌టీయూ, ఐఎఫ్‌టీయూ, ఎఐసీటీయూ తదితర కార్మిక సంఘాలు, ఉద్యోగఫెడరేషన్లు ఈ కార్యక్రమం నవంబర్ 9 నుండి 11 వరకు 3 రోజుల పాటు డీల్లీలో 2 లక్షల మంది కార్మికుల చేసిన మహాధర్నాకు కూడా మోడీ ప్రభుత్వంలో చలనం లేదన్నారు. కార్మిక సంఘాలు కోరుతున్న 12 డిమాండ్లను పరిష్కారం చేయకపోగా కార్మికులకు కొత్త సమస్యలను తెస్తున్నదని మండిపడ్డారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తరువాత నిరవధిక సమ్మెతో సహా మరో పెద్ద పోరాటానికి సిద్ధం కావాలన్నారు. దానికి ముందుగా దేశవ్యాప్త పోరాటంలో భాగంగా జనవరి 30న ఉదయం 10 గంటలకు సరస్వతి పార్కునుండి జరుగు ప్రదర్శన అనంతరం కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే సత్యాగ్రహం కార్యక్రమంలో పాల్గోనాలన్నారు. కార్మికవర్గాన్ని సమాయత్తం చేసేందుకు జనవరి 29 వరకు విశాఖలో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానం జరిగిందన్నారు. కార్మికులు హక్కులను హరిస్తూ ప్రభుత్వాలు అవలంభిస్తున్న తీరును ఐక్యంగా ఎండగట్టాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీరియం కాకుండా అడుకోవాలన్నారు. ప్రభుత్వరంగ సంస్థలు వుంటేనే విశాఖ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్మిక వ్యతిరేక విధానాలను దేశంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు ఇద్దరూ కలిసే అమలు చేస్తూరన్నారు. ఈ


సంఘీభావం తెలుపుతున్న కార్మిక సంఘం నాయకులు

విధానాలపై ఉద్యమానికి పెద్ద ఎత్తున్న కార్మికులందరూ ఐక్యంగా పోరాదాల్సినవసరం వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి ఎం. జగ్గునాయుడు, నగర అధ్యక్షుడు ఆర్కేఎస్వీ కుమార్, ఎఐటీయూసీ నగర అధ్యక్షుడు పి. రమణ, ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి సన్యాసిరావు, ఎఐసీటియా జిల్లా నాయకులు శంకరావు, పిబ్లిక్ సెక్టార్ కొ ఆర్గనేషన్ కమిటీ కన్వీనర్ ఎస్. జ్యోతిశ్వరరావు, టీసిఐ యూనియన్ గౌరవఅధ్యక్షుడు పి.ఎస్. పద్మనాభరాజు తదితరులు పాల్గొన్నారు.

"అలా నేను ఇలా నువ్వు" టైటిల్ ఖరారు


సమావేశంలో మాట్లాడుతున్న నిర్మాత వీరశంకర్

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: హెచ్‌టీఓ క్లబ్, ప్రపచంలో మొట్టమొదటి హోమ్ థియేటర్స్ సినిమాను లాంఛనంగా విశాఖలో ప్రటిం చింది. ఈ మేరకు వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో క్లబ్ లో నిర్మాత వీరశంకర్ మాట్లాడుతూ రాజ్ కందుకూరి సమర్పణలో వీరశంకర్ క్రీన్ నిర్మాణంలో వి.ఎస్. ఆదిత్య దర్శకత్వం వహించిన చిత్రానికి అలా నేను ఇలా నువ్వు టైటిల్‌ను ఖరారు చేయడం జరిగిందన్నారు. కుటుంబ అనుబంధా లకు ప్రాధాన్యతనిస్తూ లవ్, యాక్షన్ కూడా అంతే స్థాయిలో వుండేవిధంగా రూపుదిద్దుకుంటుందన్నారు. ఈ సినిమా పూర్తి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ గా రూపొందించబడుతుందని వెల్లడిం చారు. సంగీతానికి ఎంతో ప్రాముఖ్యత వున్న ఈ సినిమాకి ప్రముఖ నేపథ్య గాయకులు నిహాల్ సంగీతం సమకూర్చనున్నా రన్నారు.ఈ సమావేశంలో సంగీత దర్శకులు నిహాల్, డిఓపీ సంతోష్ శానమోని, రచయిత మురళీధర్, ఎగ్జి క్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీరాం పాల్గొన్నారు.


ఘనంగా ఉమాలింగేశ్వరస్వామి కళ్యాణం



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 42 వార్డ్ కరాస శ్రీ షిరిడిసాయి సమితి ఆధ్వర్యంలో శనివారం ఏకాదశి సందర్భంగా ఉమా లింగేశ్వరస్వామి కళ్యాణము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ నియోజక శాసన సభ్యుడు పి.గణబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా సామాజిక ప్రత్యేక పూజలు చేసారు. కమిటీ సభ్యులు ఆ ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఏకాదశ మహా పర్వదినాన స్వామివారి కల్యాణం అసలు పాల్గొనడం చాలా ఆనందదాయకంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. తదనంతరం ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదములు అందచేసి సత్కరించారు. కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు కామకుల నాగేశ్వరరావు నగర కార్యదర్శి టిడిపి వెంకు మహంతి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అడ్వకేట్స్ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తాం


ఆడ్వకేట్స్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ అధ్యక్షుడు జోగేశ్వరరావు


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జోగేశ్వరరావు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: అడ్వకేట్స్ సమస్యలు, విశాఖలో హైకోర్టు బెంచ్ తదితర డిమాండ్లను తక్షణమే పరిష్కరించకపోతే విశాఖ కేంద్రంగా ఉద్యమాలు చేయడానికి వెనుకాబోమని అడ్వకేట్స్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ అధ్యక్షుడు కీర్తి రామ జోగేశ్వరరావు తెలియజేశారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యావాదులకు హెల్త్‌కార్డ్స్, డెత్ బెనిఫిట్స్, విశాఖలో హైకోర్టు బెంచ్, డీఆర్‌టీ వంటి ట్రిబునల్స్‌ను విశాఖ నుండి వేరొక చోటికి తరలించ కుండా చర్యలు తీసుకోవాలన్నారు. వెల్ఫేర్ ఫండ్ ఎలిజిబిలిటీ 35 సంవ త్సరాలు నుండి 40 సంవత్సరాలు వరకు పెంచడం వంటి సమస్యలను ప్రభుత్వం పట్టించు కోవాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర న్యాయవాదులపై చిన్నచూపు చూడటం తగదన్నారు. 2014లో న్యాయవాదులకు టీడీపీ మ్యానిఫెస్టో అనేక హామీలు ప్రకటించి నేటికి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికి ప్రభుత్వం ఏ ఒక్క హామీను కూడా అమలుచేయకపోవడం దుర్మార్గమన్నారు. ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలన్నారు. ఈ సదస్సులో ఐఎఎల్ అధ్యక్షుడు కెవెన్ సురేష్ కుమార్, భరద్వాజ్, మార్కెండేయులు, మోహన్ నాయుడు, సత్తిబాబు, బి.వి.రమణ, ఎంఎస్ఎస్. నాయుడు, రవీంద్ర, సింహచలం, త్రివిక్రమరావు, ఉమారాణి, మంజులత శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

29వ వార్డులో కాలువ సమస్యను పరిష్కరిస్తా

ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్


కాలువను పరిశీలిస్తున్న వాసుపల్లి

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: జీవీఎంసీ జోన్ 3 కార్యాలయం పరిధి29వ వార్డు శివాలయం వీధి ప్రాంతంలో వున్న మురికికాలువ మూసివేత సమస్యను తొలగిస్తానని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ స్థానికులుకు హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో సుమారు 40 గృహాలుకు సంబంధించి పూర్వం నుండి మురికికాలువ దక్షిణ వైపుగా వుంది. అక్కడ వున్న వేరొక స్థలంలో నుండి వెళ్తున్న ఈ మార్గాన్ని బిల్డింగ్ నిర్మాణం చేసి మూసి వేశారు. దీని వలన అక్కడ వున్న స్థానికులు కాలువ నుండి వెళ్ళే వ్యర్థాలు నిలిచిపోవడంతో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. దీనిపై ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌లో సమస్యను తీసుకు వెళ్ళారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శనివారం ఆ ప్రాంతంలో సందర్శించి సమస్యను నేరుగా టౌన్‌ప్లానింగ్ అధికారులతో పర్యవేక్షించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ సమస్యను అధికారులు దృష్టికి తీసుకు వెళ్ళామని, తక్షణమే ఇక్కడ మూసివేసిన కాలువ మార్గాన్ని తీసేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో తానే స్వయంగా లేఖ వ్రాసి సమస్యను పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకుంటానన్నారు. అలాగే చంద్రబాబు ప్రవేశపెట్టిన ఇంటింటికి కొళాయి టాక్స్ వున్నా లేకపోయిన రేషన్‌కార్డు ద్వారా కొళాయి నిర్మాణాలు చేసుకోవాలని స్థానికులకు సూచించారు.

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు మాఘమాసం శుక్లపక్షం

శు. ఏకాదశి ప. 8:28 వరకు
ద్వాదశి (మర్నాడు సూ.ఉ.ముందు) తె.5.18వరకు
మృగశిర రా. 1:34 వరకు
వర్జ్యం ఉ. 8:58 నుండి 10.24 వరకు
దు.ము: సా. 4-02 నుండి 5-02 వరకు
రా.కా: సా.4-07 నుండి 5-47 వరకు

చైనాకు చెక్ పెట్టడమే లక్ష్యం

ఏదేమైనా దౌత్య, వర్తక వాణిజ్య సంబంధాలు మెరుగుపర్చుకోవటంలో భాగంగా దేశ దేశాలతో సంబంధబాంధవ్యాలను పటిష్టపర్చుకోవటం మంచిదే. ఈ కోవలోనే ఆసియాన్ దేశాలతో భారత్ సంబంధాలను బలోపేతం చేసుకోవాలనుకోవడం ఆహ్వానించదగిందే. కానీ చైనాఆధిపత్యాన్ని నిలువరించే వ్యూహంలో భాగంగా కూటముల ఏకీకరణకు పాల్పడితే అది దీర్ఘకాలంలోఅశాంతికి హేతువుగా మారే ప్రమాదమున్నది. ప్రధాని నరేంద్ర మోదీ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ఆతిథ్యం పేరిట సరికొత్త సమీకరణానికి శ్రీకారం చుట్టారు. సాధారణంగా గణతంత్ర దినోత్సవానికి ఏదో ఒకదేశాధినేతను అతిథిగా పిలువటం ఆనవాయితీ. కానీ ఈసారి ఏకంగా ఆగ్నేయాసియా పది దేశాల అధినేతలను రిపబ్లిక్ డే ఉత్సవాలకు అతిథులుగా ఆహ్వానించటంలో పెద్ద విశేషమే ఉన్నది. ఇప్పటి వరకూ అనుసరిస్తున్న లుక్ ఈస్ట్ విధానానికి ప్రధాని మోదీ తన కార్యాచరణ యాక్ట్ ఈస్ట్‌తో మరింత పదును పెట్టారు. ఏదో రూపంలో చైనా ఆధిపత్యాన్ని, వివాదాలను ఎదుర్కొంటున్న కొన్ని ఆగ్నేయాసియా దేశాలకు దన్నుగా భారత్ నిలుస్తుందన్న భరోసాతో ఆ దేశాలతో వర్తక, వాణిజ్య సంబంధాలతోపాటు, వ్యూహాత్మ ఒప్పందాలకు పునాది వేశారు. ఆగ్నేయాసియా దేశాలైన సింగపూర్, బ్రూనై, మలేషియా, థాయిలాండ్, ఇండోనేషియా, వియత్నాం, ఫిలిప్పీన్స్, లావోస్, కాంబోడియాలతో భారత్‌కు ఎలాంటి సరిహద్దుల్లేవు. కాబట్టి ఈ దేశాలతో ఎలాంటి వైరుధ్యా లు, వివాదాలూ లేవు. ఈ పది దేశాల జనాభా సుమారు 65 కోట్లు. వీటి ఉమ్మడి స్థూల జాతీయోత్పత్తి 2.60 లక్షల కోట్ల డాలర్లు. 120 కోట్ల జనాభాతో 2.26 లక్షల కోట్ల డాలర్ల జీడీపీ కలిగి ఉన్న భారత్‌తో మైత్రి సంబంధాలు రెండుపక్షాలకూ మేలు చేస్తుందనటంలో సందేహం లేదు. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో ఆగ్నేయాసియా దేశాలకు దూరంగా ఉన్న భారత్ పీవీ నరసింహారావు పాలనాకాలం నుంచి సంబంధ బాంధవ్యాలకు పునాది పడింది. లుక్ ఈస్ట్ విధానానికి పునాది వేసిన పీవీ ఆగ్నేయాసియా దేశాలతో దౌత్య, వర్తక సంబంధాలకు అంకురార్పణ చేశారు. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో రష్యాకు అనుకూలంగా ఉన్న భారత్ సోవియట్ యూనియన్ పతనమైన తర్వాత క్రమంగా అమెరికాకు చేరువవుతూ వచ్చింది. ఆ క్రమంలోనే భారత్ ఆగ్నేయాసియా దేశాలతోనూ దౌత్యసంబంధాలకు ప్రాముఖ్యం ఇస్తున్నది. ఈ నేపథ్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా ఢిల్లీలో జరిగిన ఆసియాన్ సదస్సుకు విశేష ప్రాధాన్యం ఉన్నది. భౌగోళికంగా, ఆర్థికంగా ఆగ్నేయాసియా దేశాలతో అనుబంధం భారత్‌కు అన్నివిధాలా కలిసి వచ్చే అంశం. ఇప్పటికే ఇరుపక్షాల మధ్య వర్తక వాణిజ్యం ఏడు వేల కోట్ల డాలర్లకు చేరుకున్నది. భారత్‌తో వాణిజ్యంలో ఆసియాన్ దేశాలు నాలుగో అతి పెద్ద భాగస్వాములుగా ఉన్నాయి. ఈ వాణిజ్యాన్ని మరింత పెంచుకునే దిశగా ప్రయత్నిస్తున్నాయి. అయితే సువిశాల గ్రామీణ భారతంలో ఆధునిక టెక్నాలజీ వినియోగం పట్ల అమితాసక్తితో ఉన్న ఆసియాన్ దేశాలు భారత్‌తో తమ వర్తక వాణిజ్యాలకు పెద్ద పీటవేసే దిశగా ఆలోచించటం లో ఆశ్చర్యం లేదు. దీంతో ఇరుపక్షాలకూ అనేక విధాలుగా లబ్ధి చేకూరుతుంది అనటంలో సందేహం లేదు. ఇలాంటి వ్యూహాత్మక భాగస్వామ్య విధానాల క్రమంలోంచే 2009లో ఆసియాన్ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఆ తర్వాత 2014లో దాన్ని వివిధ సేవలకు విస్తరించటంతో అనుబంధం మరింత బలపడింది. ఈ క్రమంలోనే ఆసియాన్ దేశాలతో వివిధ రంగాల్లో సహకారాన్ని విస్తరించుకోవటానికి, కార్యాచరణ, సంభాషణలు జరుపటానికి 30రకాల బృందాలు ఏర్పాటయ్యాయి. విదేశీ వ్యవహారాలు, వాణిజ్యం, పర్యాటకం, వ్యవసాయం, పర్యావరణం, పునరుత్పాదక ఇంధన వనరులు, టెలి కమ్యూనికేషన్ల రంగాల్లో మంత్రుల స్థాయి సమావేశాలు కూడా జరుగుతున్నాయి. అయితే ఈ దేశాలతో వర్తక వాణిజ్యాలను కొనసాగిస్తున్న చైనాను తక్కువ అంచనా వేయటానికి లేదు. ఇప్పటికే అనేక విధాలుగా ఆ దేశాలను తన అదుపాజ్ఞల్లో ఉంచుకోవటానికి ఎత్తులు వేస్తున్నది. పెద్ద పెద్ద ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టి ఆయా దేశాలను గుప్పిట్లో పెట్టుకోవటానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నది. ఈ నేపథ్యంలోంచే ఢిల్లీ కేంద్రంగా భారత్-ఆసియాన్ దేశాలు ఢిల్లీ ప్రకటనను విడుదల చేయటం గమనార్హం. ఆసియాన్ దేశాలతో వర్తకవాణిజ్యాలు ఒక ఎత్తు అయితే, దక్షిణ చైనా సముద్రంలో ఆధిపత్యాన్ని నెరపుతున్న చైనా విధానాలకు చెక్ పెట్టడం కూడా మోదీ ప్రధాన వ్యూహంగా కని పిస్తున్నది. తూర్పు-పడమరలను ఏకం చేసేందుకు చైనా తలపెట్టిన బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్(బీఆర్ఐ) ప్రాజెక్టులో ఆసియాన్ దేశాలు భాగస్వాములుగా ఉన్నా, చాలా విషయాల్లో ఆ ప్రాజెక్టు విషయంలో అభ్యంతరాలున్నాయి. కానీ చైనా ఆర్థికశక్తితో తాను చెప్పిందే వేదంగా, చేసిందే సరియైనదిగా దూసుకుపోతున్నది. ఈ ఫిలిప్పీన్స్, మలేషియా, సింగపూర్, వియత్నాం లాంటి దేశాలతో సరిహద్దు వివాదాలున్నా చైనా తన ఆధిపత్యంతో అన్నింటినీ తనకు అనుకూలంగా సరిపెట్టుకుపోతున్నది. పెద్దన్న పాత్రతో ఆగ్నేయా సియా దేశాల నోళ్ళు మూయిస్తున్నది. ఇట్లాంటి పరిస్థితుల్లోనే ఢిల్లీలో ఆసియాన్‌దేశాలు-భారత్ సంయుక్తంగా దక్షిణా చైనా సముద్రంలో ప్రవర్తనా నియమావళిని తర్వగా అమలులోకి తీసుకురావాలని స్పష్టం చేయటం గమనించదగినది.

సబర్మతీ..ఏమీగతి!

డెబ్బై ఏండ్ల కిందట జనవరి 30 సకల భారతా వనిని, సమ స్త ప్రపంచాన్ని, అన్ని దేశాలను, అన్ని మతాలను, జాతులను, మొత్తం మాన వాళిని అపార విషాదంలో ముంచిన రోజు. ప్రపంచంలోని ప్రజలందరూ విభేదాలన్నింటికీ అతీతంగా తమ ఒక ఆత్మీయుడిని,ఆశా జ్యోతిని, మార్గదర్శిని కోల్పోయినట్లు విలపిం చిన రోజిది. తీస్ జనవరి షామ్‌కు బాపు బిర్లా ఘర్ సే బాహ ర్ ఆయే.. పాట రికార్డు ఆ రోజుల్లో ఊరూరా, వాడ వాడ, ఇంటింటా వినిపించి, ప్రతిధ్వనించి విషాదం కలిగించేది. 1930 మార్చి 12వ తేదీన సబర్మతి ఆశ్ర మం నుంచే గాంధీజీ చరిత్రాత్మక దండి యాత్ర ప్రారంభించారు.సబర్మతిలో పన్నెం డేండ్లు, వార్ధాలో పన్నెండేండ్లు క్రియాత్మక జీవితం గడిపి గాంధీజీ భారతజాతీయ, స్వాతంత్ర్య ఉద్యమాలకు నాయకత్వం వహించారు. దండి యాత్ర తర్వాత గాంధీజీ స్వాతంత్ర్యం దొరికేవరకు తిరిగి సబర్మతిలో అడుగుపెట్టబోనని ప్రతిజ్ఞ చేశారు.

గుండెను పిండే ఆ పాట విన్న పిదప చెమ్మగిల్లని కన్నులుండకపోయేవి. ఇటీవలి సంవత్సరాలలో ఆ పాట వినిపించడం లేదు. ఆ విషాద గీతం వీనులలో వినిపిస్తున్నవా రు, ఆ గీతాన్ని నెమరువేసుకొని హృదయాలను ద్రవింపజేసుకుంటున్న వారు ఈ రోజుల్లో బహుశా ఎక్కువమంది ఉండరు. గాంధీజీ అంటే సుల్తాన్‌బజార్‌లోని గాంధీ కిరాణా స్టోర్ ఓనరా అన్న అనుమానం కలుగుతున్న రోజుల్లో, సినిమాల పేర్లు మాత్రమే తటుక్కున జ్ఞాపకంవచ్చే పరిజ్ఞానం మాత్రమే ఉన్న పరిస్థితిలో ఓ కవి జాతిపిత గాంధీజీ చివ రి క్షణాలపై సమర్పించిన అక్షర నీరాజనం జ్ఞాపకం ఉంటుందనుకోలేం. ఆ రోజు, డెబ్బై ఏండ్ల కిందట జనవరి 30 సాయంకాలం వేళ గాంధీజీ బిర్లా ఘర్‌కు వాపస్ పోలేదు. ఆ మహాత్ముని పార్థివశరీరాన్ని, రక్తసిక్తమైన దేహాన్ని కొందరు లేపి, హృదయభారంతో మోసుకొని లోపలికి తీసుకువెళ్లారు. ఆరోజు పగలు ఉప ప్రధాని, దేశ వ్యవహారాల మం త్రి సర్దార్ వల్లభాయ్ పటేల్‌తో సుదీర్ఘ చర్చల కారణంగా సాయంత్రం ప్రార్థనా సమావేశంలో పాల్గొనడానికి ఆలస్యమైందని

గాంధీజీ త్వరత్వరగా అడుగులువేస్తూ ప్రార్థనా వేదిక వైపు నడిచారు. రోజటి వలె సభికులకు గాంధీజీ నమస్కారం చేస్తుండగానే ఒక మతోన్మాది ముసుగుతో ముందుకు తోసుకుంటూ వచ్చి ఆ మహాత్ముని ఛాతీమీదికి తన చేతిలోని పిస్టల్‌తో మూడు బుల్లెట్లను పేల్చాడు.



పడగవిప్పి బుసలుకొట్టిన భయంకర, అమానుష మతోన్మాదానికి, మతోన్మాదంతో మతిభ్రమించిన ఒక దుండగుని, మూఢుడి మూడు బుల్లెట్లకు గురై భారత జాతిపిత గాంధీ మహాత్ముడు అస్తమించాడు. ఇది ఆ రోజు సాయంత్రం రోజటి వలెనే గాంధీజీ ప్రార్థనా సందేశం వినడానికి అక్కడికి చేరిన వేలాది సభికులు, ప్రేక్షకుల కళ్లముందు సంభవించిన విషాదకర సంఘటన. సకల ప్రపంచాన్ని దుఃఖ సముద్రంలో ముంచిన సంఘటన. అయినప్పటికీ, శాంతిదూత, అహింసామూర్తి, సత్యాన్వేషి, గాంధీజీ భారత ప్రజల మధ్య భౌతికంగా లేనప్పటికీ మతోన్మాదులు సహించలేకపోతున్నారు. గాంధీజీ ఆత్మకు అశాంతి కలిగించే కుట్రలు, అకృత్యాలు అనేకం జరుగుతున్నాయి. ఇటీవల 4వ బుల్లెట్ కథ ఒకటి ప్రచారంలోకి వచ్చి, సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. మతోన్మాది నాథూరామ్ గాడ్సే మూడు బుల్లెట్లు గాంధీజీని చంపలేదని, నాలుగవ బుల్లెట్ మహాత్ముని హత్యకు కారణమన్నది మతోన్మాద పైత్యం ప్రకోపించినవాళ్ల కుట్ర తాత్పర్యం. వీళ్ల కుట్ర ఫలించలేదు. గాంధీజీ హత్యపై తిరిగి విచారణ జరిపించాలన్న దుష్ట ప్రయత్నం చిత్తయింది. గాంధీజీ హత్యపై పునర్విచారణ అవసరమన్న విషపూరిత వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. గాడ్సేకు గుళ్లు కట్టించి పూజలు జరిపించాలనుకుంటున్న వాళ్లకు ఆశాభంగం తప్పలే దు.

అయినా, గాంధీజీ హత్యతో ఆరంభమైన మతోన్మాదుల పరమత ద్వేషం, అసహనం అంతటితో ఆగలేదు. గాంధీజీ హత్య అనంతరం గత డెబ్బై ఏండ్లలో అసహన శక్తుల అరాచకత్వం, పైశాచిక ధోరణి కట్టలు తెంచుకు విజృంభించాయి. సహనన శక్తుల అనైక్యత, స్పర్థలు, ఛిద్రాలు, అసహనశక్తుల విజృంభణ జ్వాలలకు ఆజ్యంగా ఉపకరిస్తున్నాయి. డెబ్బై ఏండ్ల కిందట ఈవేళ గాంధీజీ తన జీవితం, తన ఉద్యమం అప్పుడే ఆగిపోతా యనుకోలేదు. గాంధీజీ తన జీవితం అప్పుడే ముగియ నుందని, మతోన్మాదానికి వ్యతిరేకంగా నౌఖాలీలో, ఢిల్లీ తదితర ప్రాంతాల్లో తాను నిర్వహిస్తున్న కార్యకలా పాలు, శాంతిస్థాపన యత్నాలు నిలిచిపోతాయని ఊహిం చలేదు. శాంతియుత, మత సామరస్య, సహన శీల, విద్వేషరహిత, సమసమాజ, నవభారత నిర్మాణం లో తాను నిర్వహించవలసిన పాత్ర ఇంకా ఎంతో ఉందని గాంధీజీ భావించారు. తన హత్యకు రెండు రోజుల ముందు 1948 జనవరి 27న ఉదయం గాం ధీజీ హరిజన్ పత్రికలో ప్రచురణకు పంపిన సందేశం లోని వాక్యాలివి.

The Con -gress has won for us poitical freeodm, but it has yet to win economic freedom for the people and social fre - edom and moral life. These freedoms are harder to achieve than political free-dom, if only because they are constructive...


దేశానికి లభించిన రాజకీయ స్వాతంత్ర్యం గాంధీజీకి సంతృప్తి కలిగించలేదు. ఆర్థిక, సామాజిక స్వాతంత్ర్యం, నైతిక జీవనం దేశప్రజలకు అత్యావశ్యకమని గాంధీజీ గాఢంగా విశ్వసించారు. ప్రతిరోజు వలెనే ఆ రోజు కూడా గాంధీజీకి ఉదయం (సూర్యోదయం కంటే ముం దే) 3 గంటల నుంచే క్షణం తీరికలేదు. ప్రఖ్యాత బ్రిటిష్ జర్నలిస్ట్, సంపాదకుడు కింగ్‌స్లీ మార్టిన్ ఆ రోజంతా గాంధీజీని ఇంటర్వ్యూ చేశారు.

ఆరోజు ఢిల్లీ సమీ పంలో మెహ్రోలీలో ఒక ఉర్స్ కార్యక్రమంలో పాల్గొని గాంధీజీ మనస్పర్థలు, వైషమ్యాలు మంచివికా వని హిందువులు, ముస్లింలు, సిక్కులు, తదితర మతాల వారికి విజ్ఞప్తి చేశారు. గాంధీజీ హత్యకు రెండు రోజుల ముందు 1948 జనవరి 28వ తేదీన అమెరికన్ పత్రికా రచయిత, గ్రంథకర్త, గాంధీజీ విదేశీ అభిమాను ల్లో ప్రముఖుడు, గాంధీజీ జీవిత చరిత్ర రచయిత విన్సెంట్ షీన్ కూడా ఆయనను (గాంధీజీని) ఇంట ర్వ్యూ చేశారు. కింగ్‌స్లీ మార్టిన్, విన్సెంట్ షీన్ జరిపిన ఇంటర్వ్యూలలో గాంధీజీ ఎంతో ఓపికతో తన అహిం సా సిద్ధాంతాలను, శైశవ దశలో స్వతంత్ర భారతదే శంలో ఎదుర్కొంటున్న సమస్యలను, భవిష్యత్ భారతదే శం పట్ల తన స్వప్నాలను వివరించారు. జనవరి 27 సాయంత్రం ప్రార్థనా సమావేశంలో గాంధీజీ జమ్మూ-కాశ్మీర్‌లో పాకిస్తాన్ జరుపుతున్న దాడుల గురించి ప్రస్తావించి ఈ మాటలు అన్నారు.

I must ask the raiders and the Govern ment of Pakistan, for the sake of huma nity and for the sake of God to return all the abducted with due respect. It is their duty to do so. I have enough knowledge of Islam... I do not go by reusIts. It is enough, if I take care of the means...

తమ గమ్యాలను చేరడానికి మార్గం ఏదైనా, సాధనం ఏదైనా ఫరవాలేదనే వారికి ఇది గాంధీజీ ఇచ్చిన సమాధానం. 1948 జనవరి 26వ తేదీ ప్రార్థనా సమావేశంలో సందేశం ఇస్తూ గాంధీజీ అన్నారు..

బుద్ధుడు సందేశాలు



అహంకారాన్ని వీడితే ముక్తిని పొందుతారు

మనస్సును, శరీరాన్ని అదుపులో పెట్టాను. ఇప్పుడు నాలో ఏ కోరికలూ లేవు. నిగూఢ సత్యం నాలో వచ్చి నిలిచింది. నేను నిర్వాణాన్ని పొందాను. నా ముఖంలో కనిపిస్తున్న శాంతికి, నా కళ్ళలో ఉన్న కాంతికి అదే కారణం. నేనిప్పుడు భూమిపైన సత్య స్వామ్రాజ్యాన్ని స్థాపించదలిచాను. అంధకారంలో ఉన్న వారికి వెలుగును ఇచ్చి అమృతత్వ స్థితికి వెళ్ళేదారి చూపిస్తాను."

అప్పుడు ఉపకుడు, "అయితే నువ్వు పరిపూర్ణుడువు, పరమ పవిత్రుడవు, విశ్వ విజేతవు, ఒక్క మాటలో జినుడవయ్యావన్న మాట" అన్నాడు. బుదుడు అందుకు సమాధానమిస్తూ ఇలా అన్నాడు. "జినులంటే ఎవరు? స్వార్థాన్ని అహంకారాన్ని ఇంద్రియ ఉద్రేకాలను జయించినవారు. మనస్సును వశపరచుకొని చెడును త్యజించినవారు. వారే నిజమైన విజేతలు. కాబట్టి, మిత్రమా, నేను జినుడనే." ఉపకుడు తల అడ్డంగా ఊపి, "పూజనీయ గౌతమా! నీ మార్గం అటువైపు." అంటూ మరొక దారిన వెళ్ళిపోయాడు. కాశిలో ఉంటున్న ఐదుగురి సాన్యాసులు తమ పాత గురువు రావడం చూసి ఆయనకు సమ స్కరించరాదని, గురువుగా గౌరవించాలిన తమలో తాను తీర్మానించుకున్నారు. ఆయనను పేరు పెట్టి పిలవాలనుకొన్నారు ఆయన వ్రత భంగం చేశాడని, సన్యాస ధర్మం వదిలి వేశాడని వారికి కోపంగా ఉంది "ఈయన సన్యాసి కాదు, కేవలం గౌతముడే సమృద్ధిగా జీవిస్తూ, ప్రపంచ సుఖాలను అనుభవిస్తున్నాడు. అప్రయత్నంగా లేని నిలబడ్డారు. వందనాలర్పించారు, అయినా ఆయన పేరు పెట్టి పిలుస్తూ మిత్రమా, గౌతమా అని సంబోధించారు. అప్పుడు బుద్ధుడు వారితో ఇలా అన్నారు, "తథాగతుని పేరు పెట్టి పిలవకండి ఆయనను మిత్రమా అని సంబోధించకండి. ఎందుకంటే ఆయన పావన మూర్తి అయిన బుద్ధుడు బుద్ధుని హృదయం దయా పూర్ణం అయిన జీవులందరినీ సమా నంగా ప్రేమిస్తాడు. అందువలన అందరూ ఆయన తండ్రీ అని పిలుస్తారు.

ఆరోగ్యం



శరీరంలో కాల్షియం లోపిస్తే ..

పాలలో కాల్షియం సమృద్ధిగా ఉంటుందన్న విషయం తెలిసిందే. అందులోనే కాదు, కోడిగుడ్ల లోనూ, పలు ఇతర పదార్థాల్లోనూ కాల్షియం ఉంటుంది. ఈ క్రమంలో కాల్షియం ఉన్న ఆహారాలను తరచూ తీసుకుంటే ఎముకలు, దంతాలు దృఢంగా మారుతాయి. అయితే మరి కాల్షియం లోపిస్తే ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తాయో, ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో తెలుసా..? వాటి గురించే ఇప్పుడు తెలుసుకుందాం.

1. శరీరంలో కాల్షియం లోపిస్తే గోర్లు బలహీనంగా మారి పగులుతుంటాయి. అవి త్వరగా పెరగవు కూడా. ఈ లక్షణాలు కనిపిస్తే కాల్షియం లోపం ఉన్నట్లు గుర్తించాలి.

2. శరీరంలో కాల్షియం తగినంత ఉండకపోతే కండరాలు పట్టేస్తుంటాయి. కండరాల నొప్పులు వస్తాయి.

3. దంత క్షయం వస్తుంది. దంతాలు పుచ్చి పోతాయి. నోటి దుర్వాసన వస్తుంది.

4. కాల్షియం శరీరానికి సరిగ్గా అందకపోతే హైబీపీ వస్తుంది. రక్త సరఫరా గాడి తప్పుతుంది. సోడియం స్థాయిలు పెరుగుతాయి. గుండె సమస్యలు వచ్చేందుకు అవకాశం ఉంటుంది.

5. శరీరానికి కాల్షియం సరిగ్గా అందాలంటే అందుకు విటమిన్ డి ఉండాలి. కాల్షియం సరిగ్గా అందకపోతే అప్పుడు విటమిన్ డి లోపం కూడా వస్తుంది. దీంతో ఎముకలు బలహీనంగా, డొల్లగా మారుతాయి. ఎముకల నొప్పులు వస్తాయి.

6. మన శరీరంలో ఉండే కాల్షియం మెలటోనిన్ అనే హార్మోన్‌ను విడుదల చేసేందుకు ఉపయోగ పడుతుంది. మెలటోనిన్ వల్లే మనకు నిద్ర చక్కగా పడుతుంది. ఇక కాల్షియం సరిగ్గా లేకపోతే మెలటోనిన్ రిలీజ్ సరిగ్గా కాదు. దీంతో నిద్రలేమి సమస్య వస్తుంది.

చరిత్రలో జనవరి 28

1901 : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు మరియు పార్లమెంటు సభ్యులు మొసలికంటి తిరుమలరావు జననం.
1920 : తెలుగు సినిమా సంగీత దర్శకుడు బాలాంత్రపు రజనీకాంత రావు జననం.
1932 : ప్రఖ్యాత ఆంగ్ల దేశపు క్రికెట్ ఆటగాడు పంగులూరి రామన్ సుబ్బారావు జననం.
1936 : సుప్రసిద్ధ తెలుగు సినీ గీత రచయిత వేటూరి సుందరరామ్మూర్తి జననం.
1939:: రామకృష్ణ మఠం ప్రారంభించబడింది.
1953: భారత సంగీత నాటక అకాడమీ స్థాపించబ డింది.
1951 : వెస్ట్ ఇండీస్‌కు చెందిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు ఆండీ రాబర్ట్స్ జననం.
1970 : భారతీయ షూటర్, రాజ్యవర్ధన్ సింగ్ రాథోర్ జననం. కల్నల్(సేనాధిపతి) రాజ్యవర్ధన్ సింగ్ రాథోర్ (జనవరి 29, 1970న రాజస్తాన్‌లోని జైసల్మేర్‌లో జన్మించారు) ఇతను ఒక భారతీయ షూటర్, ఏథెన్స్‌లో జరిగిన 2004 వేసవి ఒలింపిక్స్‌లోని పురుషుల డబల్ ట్రాప్‌లో రజతపతకాన్ని గెలుపొందారు. 1900 పారిస్ ఒలింపిక్స్‌లో రెండు రజత పతకాలను సాధించిన నార్మన్ ప్రిట్‌చార్డ్ తరువాత, వ్యక్తిగతమైన విభాగంలో రజతపతకాన్ని పొందిన మొదటి భారతీయుడిగా ఇతను ఉన్నాడు.2004 ఏథెన్స్ ఒలింపిక్స్‌లో రాథోర్ 135 పాయింట్లతో ఉత్తీర్ణ రౌండులో ఐదవ స్థానంలో నిలిచారు, మొదటి స్థానంలో ఈ పోటీలో స్వర్ణ పతకాన్ని సాధించిన అహ్మద్ అల్మక్తూమ్ 144 పాయింట్లతో ఉన్నారు. హాకన్ డల్బీ (138) మరియు వాంగ్ జెంగ్ (137) రెండవ మరియు మూడవ స్థానాలలో నిలవగా వాల్డేమార్ స్చాన్జ్ 135తో పాయింట్లతో రాథోర్‌కు సమానమయ్యాడు. రాథోర్ ఒకొక్క రౌండులో 46, 43 మరియు 46 స్కోరును చేశారు. చివరి రౌండులో ఉత్తమమైన స్కోరుగా రెండవ స్థానంను పొందటానికి రాథోర్ 44ను చేశారు, ఈయన ముందుస్థానంలో, డబల్‌ట్రాప్ షూటింగ్‌లో అత్యంత పోటీని కలిగి ఉండే పోటీలలో పాల్గొని 25 పతకాలను గెలుపొందిన అల్మక్తూమ్ 45తో నిలిచారు. 2008 బీజింగ్ ఒలింపిక్స్ వద్ద పురుషుల డబల్ ట్రాప్ పోటీలో జరిగే చివరి ఆటకు అరతను సాధించటంలో రాథోర్ విఫలమయ్యారు, ఆయన ఉత్తీర్ణ రౌండులో 15వ స్థానంలో నిలిచారు. ఆయన ప్రస్తుతం భారతసేనలో సేనాధిపతిగా ఉన్నారు. పూణే ఖడక్వాస్లాలోని నేషనల్ డిఫెన్సు అకాడెమి యొక్క పూర్వ విద్యార్థి రాథోర్. 2003-2004 - అర్జున పురస్కారం 2004-2005 - రాజీవ్ గాంధీ ఖేల్ రత్న తదితర అవార్డులు అందుకున్నారు.



దిన ఫలాలు

ఆదివారం -28-1-2018

మేషం: ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. మొండి బాకీలు వసూలవుతాయి. పారిశ్రామిక, కళారంగాల వారికి సన్మాన యోగాలు, రివార్డులు అందుతాయి. వస్తులాభాలు పొందుతారు.

వృషభం: ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా మిత్రుల సహాయంతో అధిగమిస్తారు. ఊహించని సమస్యలు చికాకు కలిగిస్తాయి. కుటుంబంలో సంతోషం నింపుతుంది.

మిథునం: కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన చోటు చేసుకుంటుంది. ఆకస్మిక ధనలాభాలు ఉన్నాయి. వృత్తి, వ్యాపా రాలు లాభసాటిగా సాగుతాయి. ఇంటర్వ్యూలలో పాల్గొంటారు.

కర్కాటకం : బంధువులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుంచి ముఖ్యమైన సమాచారం అందుతుంది. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

సింహం : ఋణవిముక్తి లభిస్తుంది. ఆర్థికపరిస్థితి అనుకూలంగా ఉంటుంది. పనులలో జాప్యం జరిగినా శ్రమించి పూర్తి చేస్తారు. సోదరుల నుంచి ఆస్తి లాభాలు ఉన్నాయి.

కన్య: మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవడంతో ఊరట చెందుతారు. విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి.

తుల: ప్రముఖులతో పరిచయాలు అనుకూలిస్తాయి. కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. విందువినోదాలలో పాల్గొంటారు. పెట్టుబడులకు తగిన సమయం.

వృశ్చికం: వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఆర్థికపరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. దూరప్రాంతాల నుంచి అందిన సమాచారం ఆనందం కలిగిస్తుంది.

ధనస్సు: దీర్ఘకాలిక సమస్యలను నుంచి బయటపడతారు. ఆరోగ్యం కుదుటపడుతుంది. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి.

మకరం: మిత్రుల నుంచి ఒత్తిడి కొంతవరకు తొలగుతుంది. ప్రయాణాలలో తొందరపాటు తగదు. ఋణాలు కొంతమేరకు చెల్లిస్తారు. జీవితభాగస్వామి నుంచి ఆస్తి లాభం పొందుతారు.

కుంభం: వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. కొత్త మిత్రులతో కలిసి వ్యాపారాలు ప్రారంభిస్తారు. జీవితభాగస్వామి నుంచి కీలక సమాచారం అందుతుంది.

మీనం: మిత్రులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థికపరిస్థితి అనుకూలంగా ఉంటుంది. చేపట్టిన పనుల్లో అధిక శ్రమ మినహా ఫలితం ఉండదు. వివాదాలకు దూరంగా ఉండండి.

తిరుమల చరితామృతం

మతసామరస్యం నెలకొన్న శతాబ్దం

ఎవరి మతం వారు ఆచరించి, వారి వారి సాధన కొనసాగించే సంప్రదాయం మొదలైంది. మతాంతరీకరణ విషయంలో పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరగలేదు. ప్రభుత్వం క్రైస్తవ సంస్థలకూ సహాయ సహకారాలందించినా, హిందూ మతానికి వ్యతిరేకులుగా ప్రవర్తించలేదు. ఆలయ ఆదాయాలు ఆలయ పరిపాలకుల చేతుల్లోనే వుండేవి. మతాల ఆదాయాలతో ధార్మిక కార్యక్రమాలు చేయడానికి మఠాధిపతులకు స్వేచ్ఛ వుండేది. ప్రజలు తమ కోరికలను బట్టి, దాన ధర్మాలు చేసుకొనే వెసులుబాటు వుండేది. వారి చేసిన దాన ధర్మాలు ప్రభుత్వపరం అవుతాయన్న భయం వుండేదికాదు.

ఈ పరిస్థితులు దాదాపు దేశానికి స్వాతంత్ర్యం వచ్చేవరకూ కొనసాగాయని చెప్పాలి. ఆ రోజుల్లో చిన్నాపెద్దా రాజ్యాలు, జమీలు, 500 కు పైగా దేశంలో ఉండేవి. చాలా హిందూ రాజ్యాలు, కొన్ని ముస్లిం రాజుల పాలనలో వుండేవి. ఇవన్నీ ఒకరకంగా ఆంగ్లేయుల చెప్పుచేతల్లో నడిచేవి. ఆ శతాబ్ది కాలం ఒక రకంగా మతసామరస్యం నెలకొన్న కాలంగా చెప్పుకోవచ్చు. బలవంత మతాంతరీకరణలు కాని, మభ్యపెట్టి, మతం మార్పిడులు చేయడం కాని, ఒక మతం వారు, ఇంకొక మతంవారిపై దౌర్జన్యాలు చేయడంకాని అంతగా వుండేవికావు. ఎవ్వరి నమ్మకాలను వారు ఆచరించుకొనే స్వేచ్ఛ వున్న రోజులు అవి. ఇవ్వాళ రాజ్యాంగంలో Secularism అని మనం రాసుకున్న విధానం ఒక రకంగా నిజంగా అమలు జరిగింది ఆ రోజుల్లో. మరి మనకు స్వాతంత్ర్యం వచ్చాక జరిగిందేమిటి? రాజ్యాంగంలో సెక్యులరిజమ్ విధానాన్ని అవలంబించాం. అంటే ప్రభుత్వం ఏ మతాన్నీఅధికారికంగా ఆమోదించదు. అన్ని మతాలు ప్రభుత్వదృష్టిలో సమానమే. ఎవరి మతం వారు యథేచ్ఛగా అవలంబించవచ్చు. అంతేకాదు, మత ప్రచారం చేసుకోవడానికి స్వేచ్ఛ కూడా వుంది. దానివలన తమ మతం గురించి ఇతర మతాల వారికి కూడా స్వేచ్ఛగా ప్రచారం చేసి మతాంతరీకరణ చేసుకోవచ్చు.

ఈ విధానం హిందూమతం మీద, సంస్కృతీ సంప్రదాయాల మీద పెద్ద దెబ్బ తీసింది. ఇప్పటివరకూ రాజులూ, జమీందారుల మీద, మఠాధిపతులు, పీఠాధిపతుల మీద,



దేవాలయాల మీద ఆధారపడ్డ వ్యవస్థను మొదట రాజు ఆదరణ కరువైంది. ఇంగ్లీష ప్రభుత్వం వున్న చిన్నాపెద్ద రాజ్యాలు, దేశంలో స్వాతంత్ర్యం వచ్చేనాటికి 500 పైగా వుండేవి. అవన్నీ స్వతంత్ర భారతదేశంలో కలిసిపోవడంతో, రాజుల అధికారాలు వాటితో ఆస్తులు, ఆదాయాలు పోవడంతో వారి ఆదరణపై ఆధారపడ్డ వారి మనుగడ ఇబ్బందిలో పడింది. కొత్త చట్టాలు- దున్నేవాడిదే భూమి అన్నభావనతో కౌలుదారీ చట్టాలు, భూ పరిమితి చట్టాలతో మఠాలు, పీఠాలు వారి అధీనంలో ప్రతి సంవత్సరం ఆదాయాన్నిచ్చే మాన్యాలు పోయాయి. కొన్ని రాష్ట్రాలలో దేవాలయాల పరిపాలన బాధ్యత ప్రభుత్వం చేపట్టడంతో నెమ్మదిగా ఆలయ ఆదాయవ్యయాలు, ఆస్తుల సంరక్షణ, ఆదాయాలు పెంచడం, యాత్రికుల వసతులపై ధ్యాస పెరిగి - ధర్మ ప్రచారం, ధర్మరక్షణ, సంస్కృతి పరిరక్షణలు చిన్న చూపునకు గురయ్యాయి. సనాతన ధర్మప్రచార, పరిరక్షణ కేంద్రాలుగా వుండే దేవాలయాలు ధనార్జన కేంద్రాలుగా, వ్యాపార సంస్థలుగా తయారయ్యాయి. ధార్మికులు ఆలయ పాలకులుగా నియమింపబడే బదులు, అవి రాజకీయ నాయకుల ఆవాస కేంద్రాలుగా తయారయ్యాయి. మఠాధిపతులు, పీఠాధిపతులు వారి వారి ఆదాయాలు, లేదా వారి అధీనంలో వున్న కొన్ని ఆలయాల ఆదాయంపై ఆధారపడవలసి రావడం, దానితో రానురాను వారు ధనిక శిష్యులను మాత్రం ఉద్ధరించే కార్యక్రమాలు, వారివారి శిష్యులు ఇతర మతాలకు పోకుండా సంరక్షించుకోవడంతో సరిపోయింది. వారి ధర్మరక్షణ కొన్ని వర్గాల వారికే పరిమితం కావడం చూస్తాం. ఆలయాల ఆస్తులు అక్రమ ఆక్రమణకు గురికావడం, ప్రభుత్వ నిర్లక్ష్యం వలనో, దేవాదాయ అధికారుల అశ్రద్ధ లేక లాలూచీతనం వలననో దేవాలయాల భూములపై వచ్చే ఆదాయాలు గణనీయంగా పడిపోవడంతో ఎన్నో ఆలయా లలో అర్చకుల జీవనా ధారాలు పోయి, ఆలయాలలో ధూప దీప నైవేద్యాలకు కూడా వెసులుబాటు లేకుండా పోయింది. దేవాదాయశాఖ దృష్టంతా ఆదాయాలు వచ్చే ఆలయాల పైనే... వేల కొద్దీ ఆలయాలు జరుగుబాటులేక మూతపడి పోవడమో, లేదా ఆ ఆలయాలను నమ్ముకున్న అర్చకులు వాటిలో కొంత కైంకర్యం చేసి ఆలయం మూసి, ఇతర వ్యాపకాలకు పోవడమో జరుగుతూ వచ్చింది. అలా ఈ ఆలయాలు భక్తుల కోసం కాకుండా, ఆ వంశపారంపర్య అర్చకుల దయా ధర్మాల మీద ఆధారపడటం మొదలైంది. ప్రాచీనంగా ప్రతి ఆలయంలో పురాణ ప్రవచనాలు ప్రతిరోజూ జరిగి, గ్రామ ప్రజలకు, నీతి, న్యాయం, ధర్మం తెలిపే సంప్రదాయం ఉంది.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
ఆదివారం 28-1-2018

పల్లెలను కప్పేస్తున్న పొగమంచు

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: తొమ్మిది గంటల వరకు పల్లెలకు కప్పిన పొగమంచు. సంక్రాంతి గడిచినా పల్లెల్లో చలి, పొగమంచు తగ్గుముఖం పట్టలేదు. శనివారం ఉదయం తెల్లవారుజామున కురిసిన పొగమంచు ఉదయం తొమ్మిది అయినా మంచు ముసుగు నుంచి సూర్యుడు కనిపించని విధంగా మంచుకురిసింది. దీంతో చలిపెరిగింది. ఈ మంచు వలన నష్టం తప్ప లాభం లేదని రైతన్నలు విచారం వ్యక్తం చేశారు. ఈ మంచు వలన మామిడి రైతులకు నష్టం వాటిల్లుతుందని ఇప్పుడే వచ్చిన మామిడిపూత నష్టం వాటిల్లుతుందన్నారు.

గవరపాలెం గౌరమ్మ సంబరం ప్రారంభం



గౌరీపరమేశ్వరులను దర్శించుకున్న దాడి వీరభద్రరావును సత్కరిస్తున్న దృశ్యం



గౌరీపరమేశ్వరులను దర్శించుకున్న దాడి రత్నాకర్

గౌరీపరమేశ్వరులను దర్శించుకున్న ప్రముఖులు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
ఉత్తరాంధ్రలోని ప్రఖ్యాతి గాంచిన గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవం ఎంతో ఘనంగా శనివారం ప్రారంభమైంది. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖులు గౌరీపరమేశ్వరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన వీరికి ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికి, దర్శనానంతరం ఘనంగా సత్కరించి గౌరీపరమేశ్వరుల చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. మాజీ మాజీ మంత్రి దాడి వీరభద్రరావు,వైసీపీ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్, వైట్ కళాశాల కరస్పాండెంట్ రత్నాకర్ దంపతులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు దంపతులు, ఆడారి జగన్నాథరావు దంపతులు, వైసీపీ నాయకులు గొర్లి సూరిబాబు, జాజుల రమేష్, సూరిశెట్టి రమణ అప్పారావు, మళ్ల రామచంద్రరావు,వేగి త్రినాథ్, ఆళ్ల నాగేశ్వరరావు తదితరులు గౌరీ పరమేశ్వరులను దర్శించుకొని పూజలు నిర్వహించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, కమిటీ ప్రతినిధులు కొణతాల వెంకట వరప్రసాద్,కొణతాల శ్రీనివాసరావు,కొణతాల మురళీకృష్ణ,కొణతాల బాబూరావు పెంటకోట వెంకట సత్యనారాయణ, పీవీ రమణ,దాడి కృష్ణ,మద్దాల శంకరరావు, సూరిశెట్టి నర్సింగరావు,కొణతాల ప్రసాద్, కొణతాల చంద్ర, బుద్ద భూలోకనాయుడు, కాండ్రేగుల వాసు,కొణతాల నాయుడు,కాండ్రేగుల విస్సు, దాడి కృష్ణ,పీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.



గౌరీపరమేశ్వరులను దర్శించుకున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు దంపతులు, జగన్నాథరావు దంపతులు



గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న సీఐ విద్యాసాగర్




గౌరీపరమేశ్వరులను దర్శించుకున్న వైసీపీ అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్



గౌరీపరమేశ్వరుల సన్నిధిలో డిఎస్పీ కేవీ రమణ

పరవాడ బీసీ కాలనీలో ఆగని భూ ఆక్రమణ

రెవెన్యూ అధికారులు హెచ్చరించినా ఫలితం లేదు



ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలు

పరవాడ, న్యూస్‌లీడర్:
పరవాడ బీసీ కాలనీ సర్వే నంబరు 11 కొండ ప్రాంతంలో కొందరు అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ స్థలాలు ఎటువంటి అనుమతులు (పట్టాలు) లేకపోయినప్పటికీ ఇళ్ళ నిర్మాణ పనులు మాత్రం ఆగడం లేదు. రోజు రోజుకి పెరుగుతూ వస్తున్నాయి. పని దినాల్లో పనులు జరుగుతున్నట్లు కనిపించకపోయినప్పటికీ సెలవు దినాల్లో పాటు రాత్రి సమయాల్లో ఇక్కడ ఇల్లు నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలుస్తుంది. అయితే కొంతకాలం క్రితం అక్రమ నిర్మాణాలు కట్టడం జరుపుతున్న వారిపై రెవెన్యూ అధికారులు హెచ్చరించి వదిలేశారు. దీంతో అక్రమదారులు కొంతకాలం గుప్చుప్‌గా ఉండి మరలా ఇల్లు నిర్మాణ పనులు జోరందుకుంది. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలు జరిగినప్పుడు కఠినచర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ అధికారులు తూతూ మంత్రంగా హెచ్చరించి వదిలేయడంతోనే ఇటువంటి ఆక్రమణలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇవి అధికారులు నిర్లక్ష్యమే ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడానికి కారణమని చెబుతున్నారు. ఇప్పటికైనా దీనికి సంబంధించిన రెవెన్యూ అధికారులు స్పందించి ఇల్లు ఆక్రమణలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

కొణతాల దీక్షకు అఖిలపక్షాల మద్దతు



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
రాష్ట్ర మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, గిరిజన యూనివర్సిటీ, హెల్త్ కార్డులు ఏర్పాటు చేయుట, పోలవరం నిధులు, ఎయిమ్స్ హాస్పటల్ తరహాలో అభివృద్ధి చేయాలని, రైల్వేజోన్ సాధనకై కొణతాలకు మద్దతు తెలుపుతూ కొణతాల అభిమానులు, అఖిలపక్షాల నాయకులు నినాదాలు చేశారు. స్థానిక నెహ్రూచౌక్ జంక్షన్‌లో రిలేనిరాహారదీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ రైలు దీక్ష తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లుగా వర్తకసంఘం అధ్యక్షుడు కొణతాల లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలసాల కిషోర్, నూకాంబిక దేవస్థానం మాజీ చైర్మన్లు పిళ్లా కొండయ్యనాయుడు, పీలా నాగశ్రీను తెలిపారు. ఆయనకు మద్దతుగా దీక్షల్లో కూర్చున్నవారు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ యల్లపు చంద్రమోహన్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మదగల శ్రీను, కేఎం నాయుడు, పలువురు బెల్లం వర్తకులు, పట్టణ ప్రముఖులు, సీపీఐ నాయకులు వైఎన్.భద్రం, కోరిబిల్లి శంకర్రావు, వెంకటేశ్వరరావు, కోన లక్ష్మణ, సీపీఎం నాయకులు ఎ.బాలకృష్ణ, మళ్ల సత్యనారాయణ, ప్రత్యేక హోదా విభజన కమిటీ సాధన సమితి ప్రతినిధి కనిశెట్టి సురేష్‌బాబు, టీడీ సంఘం నాయకులు బొట్టా చిన్నియాదవ్, మాజీ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని రైల్వేస్టేషన్‌కు ర్యాలీగా వెళ్లి కొణతాల రామకృష్ణకు మద్దతు తెలిపారు.



భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా జీవీఎంసీ 57వ వార్డు కొండయ్య వలస శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి తెల్లవారుజామునుంచి విశేష పూజలు చేశారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ కంచిపాటి గురుమూర్తి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో బలిరెడ్డి సత్యనారాయణ, ఆలయ కమిటీ ప్రతినిధులు బుఆర్‌సిహెచ్ అప్పారావు, బుదిరెడ్డి అప్పారావు, విందుల కిషోర్, తాతారావు, మరిడిమాంబ మహిళా మండలి అధ్యక్షురాలు కర్రి అప్పల నర్సమ్మ, ప్రియదర్శిని, మహిళా మండలి ప్రతినిధులు పట్టా ఎడిరత్నం, విందుల లక్ష్మి, కరణం రాము తదితరులు పాల్గొన్నారు.
-న్యూస్‌లీడర్, విశాఖపట్నం

ఈవీఎం గొడౌన్స్‌ను సందర్శించిన కలెక్టర్



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:
గ్రేటర్ విశాఖ ఆర్.అండ్.బి కూడలి ఎఫ్.సి.ఐ గొడౌన్స్ వద్ద భద్రపరచిన ఈవీఎం యంత్రాల గదిని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ శనివారం ఉదయం సందర్శించారు. ఈమేరకు ఈవీఎం యంత్రాలు భద్ర పరచిన గది తాళాలకున్న సీళ్లను పరిశీలించారు. పరిశరాల్లో భద్రతపై ఆరా తీశారు. ఈవీఎం యంత్రాల గొడౌన్స్ వద్ద భద్రతపై దృష్టి సారించాలని అర్బన్ తహశీల్దార్ నాగభూషణ్‌కు ఆదేశించారు. కార్యక్రమంలో డి.ఆర్.ఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్నికల అధికారి మూర్తి, రెవిన్యూ ఇనస్పెక్టర్ చైతన్య, వి.ఆర్.ఓ రామానాయుడు, జ్యోతి లక్ష్మీ సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ డెయిరీలో గణతంత్ర దినోత్సవం

గాజువాక, న్యూస్‌లీడర్



పతాకావిష్కరణ చేస్తున్న డెయిరీ ఎండి ఎస్వీ రమణ

విశాఖ డెయిరీలో 69వ గణతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. సంస్థ మేనేజింగ్ డైరక్టర్ ఎస్వీ రమణ పతాకావిష్కరణ చేసి సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ డెయిరీని ప్రగతి పథంలో నిర్వహించేందుకు కార్మిక,ఉద్యోగుల సేవలు అభినందనీయమన్నారు. ఏడాదికి 1300కోట్ల టర్నోవర్‌తో రాష్ట్ర వ్యాప్తంగా విశాఖడెయిరీ ఉత్పత్తులు మార్కెటింగ్ చేస్తున్నట్టు చెప్పారు. ఇంతటి విజయానికి కారకులైన సిబ్బందిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. అను నిత్యం కార్మిక, ఉద్యోగులకు దిశ నిర్దేశ్యం చేస్తున్న డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు ఆధ్వర్యంలో సంస్థ మరింత ప్రగతి సాధిస్తుందన్న ఆశాభావాన్ని కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది, కార్మికులు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ సీనియర్ జనరల్ మేనేజర్ విజయారావు, మార్కెటింగ్ జిఎం ప్రసాద్, హెచ్ఆర్ ఎజిఎం చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉక్కులో రాష్ట్ర పరిశ్రమల కమీషనర్ సదస్సు

గాజువాక, న్యూస్‌లీడర్:
రాష్ట్ర కర్మాగార కమీషనర్ ఆధ్వర్యంలో విశాఖ స్టీల్ ప్లాంట్ నాగార్జున సమావేశ మందిరంలో సాయంత్రం అవగాహన సదస్సును నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమల కమీషనర్‌తో పాటుగా వివిధ కర్మాగారాలకు చెందిన యజమానులు, పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొని చిన్నపరిశ్రమలు వాటి నిర్వహణ, అభివృద్ధిపై చర్చించనున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై జిల్లాలోనే కాకుండా వివిధ జిల్లాల్లో చిన్న, మధ్యతరహ పరిశ్రమలు ఆధారపడి ఉన్న నేపథ్యంలో నేడు జరగనున్న సదస్సుకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో చిన్న పరిశ్రమలకు కావలసిన ముడిసరుకుతో పాటుగా ప్రభుత్వం అందించాల్సిన సహకారాంలపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది.
ఈ సదస్సులో విశాఖ జిల్లాలో ఉన్న చిన్న, మధ్యతరహ పరిశ్రమలకు చెందిన యజమానులు, నూతనంగా పరిశ్రమలు స్థాపించాలనుకొనే వారు పాల్గోనాలని అధికారులు తెలిపారు.



శ్రీ షిర్డి సాయి ఆశీస్సులతో సమాజానికి మార్గదర్శనం అని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అన్నారు. అగనంపూడి శ్రీ షిర్డిసాయి ధ్యాన మందిరం 18వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉక్కు టిఎన్‌టియూసీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వరి, దువ్వాడ శ్రీనువాసు, హరినాధ కోలాటం గ్రూపు ఆర్గనైజర్ గంట్ల స్వరూపాలను ఆలయ కమిటీ సన్మానించారు. ఈ ఉత్సవంలో ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, హెచ్‌డీసీ చైర్మన్ కొర్రాయి జగదీష్, సీడబ్ల్యూసీ కార్యదర్శి శీరం శెట్టి గోవిందరావు, విద్యా కమిటీ చైర్మన్ ఎస్ సింహాచలం, ఎం వెంకటరమణ పాల్గొన్నారు.
-న్యూస్‌లీడర్, విశాఖపట్నం

నూకాంబిక అమ్మవారి ఆలయంలో రాట మహోత్సవం



అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్:
ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పది కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఆలయంలో శనివారం ఉదయం కొత్త అమావాస్య జాతరను పురస్కరించుకొని రాట మహోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది కొత్త అమావాస్య జాతరను భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలను ఇప్పటి నుంచే తీసుకోవడం జరుగుతుందన్నారు. అమ్మవారి సంవత్సర ఆదాయం సుమారు కోటి రూపాయలు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అమ్మవారి ఆలయం మహాగోపురం 83 అడుగుల ఎత్తు నిర్మించేందుకు ప్రభుత్వ ఆమోదంకు తెలియజేశామన్నారు. అమ్మవారి ఆలయానికి వచ్చే రోడ్డుకు ఎనిమిది కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని టెండర్లు కూడా పూర్తయ్యాయని త్వరలో పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర మంత్రులు అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు, పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పీలా అన్నారు. ముందుగా నూకాంబిక అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ ఎస్.సుజాత, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మళ్ల సురేంద్ర, బొడ్డేడ జోగినాయుడు, మాజీ ఎంపీపీ కొణతాల బాబురావు, కొణతాల నూకునాయుడు, వేగి కృష్ణ, మారిశెట్టి జగన్నాథరావు, కాండ్రేగుల జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

మౌలికసదుపాయాల కల్పనకు రూ. 23 కోట్ల నిధుల మంజూరు

ఎమ్మెల్యే పీలా

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్:
సత్యనారాయణపురం మెగా లేఅవుట్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు 23 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. శనివారం ఉదయం లేఅవుట్‌లో నిర్మాణమవుతున్న గృహాలను ఏపీ టిట్కో సీఈ ఆనందరావుతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ ఈ ఏడాది అక్టోబర్ నాటికి గృహనిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయనున్నామన్నారు. మొత్తం నాలుగువేల గృహాలను ఇక్కడ నిర్మించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా గృహాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. లేఅవుట్‌కు ప్రధాన రహదారి నుంచి డబుల్‌రోడ్డు ఏర్పాటు చేసి సెంట్రల్‌లైటింగ్‌ను కూడా ఏర్పాటు చేయడం కూడా జరుగుతుందన్నారు. ఈ లేఅవుట్ పక్కన విద్యుత్ సబ్‌స్టేషన్ కూడా ఏర్పాటు చేయాలని ఆర్ఈసీఎస్ ఎండీ శ్రీనివాసరాజును ఎమ్మెల్యే కోరారు. పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆక్రమణలను తొలగించాలని ఆర్డీవో సూర్యకళను ఆదేశించారు. ఆర్డీవో సూర్యకళ మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు చేస్తే ఇబ్బందులు పడతారని హెచ్చ రించారు. ఇప్పటికే నిర్మాణాలు పూర్తి చేసిన వారు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంటే వంద గజాలు స్థలం క్రమబద్దీకరిస్తామన్నారు. గృహనిర్మాణశాఖ ఎస్ఈ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న గృహనిర్మాణ ప్రాజెక్టు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మానసపుత్రిక వంటిదని గృహాల నిర్మాణాల్లో నాణ్యతా లోపాలు కనిపిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ నరసింహమూర్తి, డీఈ జయకుమార్, ప్రాజెక్టు మేనేజర్ వెంకటేశ్వరరావు, రెవెన్యూ అధికారులు, ఏఈలు రాజబాబు, బాబురావు, టీడీపీ నాయకులు మళ్ల సురేంద్ర, బీఎస్ఎంకే జోగినాయుడు, కొణతాల బాబురావు, దంతులూరి రాజాబాబు, బొలిశెట్టి శ్రీనివాసరావు, దాడి జగన్, సిరసపల్లి సన్యాసిరావు, ఎం.గోపాలరావు, గోవింద్, మళ్ల శ్రీనివా సరావు పచ్చికూర రాము, తుమ్మపాల సర్పంచ్ చదరం మహలక్ష్మినాయుడు, కొత్తూరు సర్పంచ్ మేడిశెట్టి రాధ నూకరాజు పాల్గొన్నారు.



గృహ నిర్మాణపనులను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పీలా

వైభవంగా భీష్మ ఏకాదశి పూజలు

ఎలమంచిలి, న్యూస్‌లీడర్:
భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ముఖ్య ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లకొండపై వెలసిన శ్రీ సూర్యనారాయణమూర్తి ఆలయంలో భక్తులచే కమిటీ వారు గాయిత్రి హెూం నిర్వహించారు. తులసీనగర్ రామాలయంలో, పాత ఊరు దేవాలయం, వేణుగోపాలస్వామి దేవాలయం, కొత్తపేట రామలయంలో, వీరన్నకొండపై వెలసిన వెంకన్న దేవాలయంలోను ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు, సమరత సేవా ఫౌండేషన్, డివిజన్ ధర్మ ప్రచారక్ కర్త ఆడారి గంగాధర్, మండల ప్రచారకుడు రాజాన సత్యనారాయణలు పాల్గొన్నారు.

క్షేమంగా వెళ్లండి... భద్రంగా తిరిగి రండి

ట్రాఫిక్ నిబంధనలపై విశాఖలో అమెరికన్ల ప్రచారం

వాహనాల వద్దకు వెళ్లి సూచనలు



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:
విశాఖనగర ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరుతూ పాత్ర ఇండియా (బీపీఓ), సీఎస్ఆర్ గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో సత్యం జంక్షన్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి అమెరికన్ ప్రతినిధులు హాజరు కావడం ప్రత్యేక ఆకర్షణను సంతరించుకుంది. ఈ సందర్భంగా అమెరికన్ ప్రతినిధులు, పాత్ర బీపీఓ సిబ్బంది కలిసి 200 మందిపైగా పాల్గొని ట్రాఫిక్ నిబందనలు పాటించాలంటూ నేరుగా వాహనదారుల వద్దకు వెళ్లి ట్రాఫిక్ నిబందనలు తెలిపారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ సంస్థ లక్ష్మి ముక్కవల్లి మాట్లాడుతూ విశాఖ మహా నగరంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని ఈ తరహా కార్యక్రమం చేయడం సంతోషకరం అన్నారు. ప్రతివారాంతంలో, సెలవు దినాలలో ఈ తరహా కార్యక్రమాలు చేస్తుంటామన్నారు. ముఖ్యంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం, ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమాలు, విశాఖ సముద్ర తీరంలోగల పలువురు నాయకుల విగ్రహాలు శుభ్రపరచడం, వృద్ధాశ్రమాల్లో సేవాకార్యక్రమాలు నిర్వహించడం, అనాథ పిల్లలను దత్తత తీసుకొని వారిని చదివించడం వంటి కార్యక్రమాలు ఒక సీఎస్ఆర్ టీంగా ఏర్పడి నిర్వహిస్తానున్నామన్నారు.తమ సంస్థ ప్రతినిధులు ఈ తరహా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులు సమకూర్చి తమను ఉత్తేజ పరుస్తుంటారని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు రోడ్లపై వెళ్లేటప్పుడు క్రమం తప్పకుండా ట్రాఫిక్ నిబందనలు పాటించాలని కోరారు. ట్రాఫిక్ నియమాలపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహనా సదస్సులు దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై పలు సూచనలు ఇచ్చారు. రోడ్లపై వెళ్ళినప్పుడు పాదచారులు జీబ్రా లైన్ పై నడవాలన్నారు. హెల్మెట్ పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. కార్‌లో ప్రయాణించినప్పుడు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాన్నారు. ధ్వని కాలుష్యం వెదజల్లే పెద్ద హారన్‌లు వాహనాలకు అమర్చి ప్రజలకు ఇబ్బందులు కలుగ చేయరాదన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్లపై ప్రయాణించినపుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించిన వారి వద్దకు నేరుగా వెళ్లి పెన్నులు పంపిణీ చేసి ధన్యవాదాలు తెలిపారు. నేటితి యువత కోసం అవగాహనా రీత్యా ఈ తరపు కార్యక్రమాలు చేయడం తమ సంస్థ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు అమెరికా గ్రూప్ సైమన్ డేవిస్ సీన్ కెన్నెడీ, టోన్యీ దావెల్ కార పఫ్, నిర్వాహకులు, సంస్థ హెచ్ ఆర్ డైరెక్టర్ శ్రీనివాస్ పిండి, డిజిఎం విజయ్ భాస్కర్, టీం లీడర్ ఫణి హెచ్ ఆర్ శశికాంత్, జగన్, ఫణి, బాబురావు, షీలా, శోభా, నళిని, జై క్రాంతి సర్వాన్ తదితరులు పాల్గొన్నారు.





సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్

ఫిబ్రవరి 9న మిస్ ఇండియా ఆడిషన్స్

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ఫిబ్రవరి 9వ తేదీన విశాఖలో కలర్స్ ఫెమీనా మిస్ ఇండియా 2018 ఆడిషన్స్ నిర్వహించనున్నట్లు ఫ్యూచర్ గ్రూప్‌కు చెందిన ఎఫ్‌బిబి సి. రాజేష్ సేద్ పేర్కొన్నారు. దేశంలోని 30 రాష్ట్రాలలో ప్రధాన నగరాల్లో వీటిని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 9న విశాఖ 10న చెన్నై, 11న కొచ్చి, 16న రాయ్‌పూర్, 17న హైదారాబాద్, 18న బెంగుళూరు, 24న పాట్నా, 25న భువనేశ్వర్ మార్చి 4న రాంచీ తదితర నగరాల్లో జరుగుతాయన్నారు. ఇందులో పాల్గొనే యువతులు ఆయా రాష్ట్రాల్లో వున్నట్లు వారి వద్ద తగిన డాక్యుమెంట్స్ ఖచ్చితంగా వుండాలన్నారు. ఎత్తు 5.5, అంతకంటే ఎక్కువ వున్నవారు, 18 నుంచి, 25 ఏళ్ళ మధ్య పాల్గొనాలన్నారు. ప్రతీ జోన్‌కి ఒక సెలబ్రిటీ నాయకత్వం వహిస్తారన్నారు.

31న నాగశాంతి మహా యజ్ఞం



పెందుర్తి, న్యూస్‌లీడర్: పెందుర్తి సాధుమఠం దరి శ్రీ మహా కామేశ్వరి పీఠంలో మాఘమాస పౌర్ణమి సందర్భంగా జనవరి 31వ తేదీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటలవరకు మహర్షి యద్దనపూడి అయ్యన్నపంతులు గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. అరుద్ర, స్వాతి, శతభిషం, అశ్వని, మఖ, మూల జన్మనక్షత్రాలవారు, అశ్లేష జన్మనక్షత్రాల వారు ఈ యజ్ఞంలో పాల్గొన్నారు. రాత్రి చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 9 గంటలనంచి సాయంత్రం 4 గంటలవరకు నిర్వహిస్తారు. జాతకంలో కాలసర్పదోషంలో ఉండి, పై నక్షత్రాలవారికి ఈ యజ్ఞము చాలా ప్రత్యేకమైనది. ఫలితాలు వెంటనే వస్తాయి. మాఘపూర్ణిమ రాహుగ్రహోస్తదయ - చంద్రగ్రహణం పుష్యమి అశ్లేషా నక్షత్రాల వారు ఈ యజ్ఞంలో పాల్గొన్నా గ్రహణ దోషము పోయి మంచి ఫలితాలను పొందుతారు.

మిలీనియం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ రంగంలో ప్రముఖ అగ్రగామి సంస్థ మిలినియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థ, ఎన్నో సంవత్సరాల నుండి రోగులకు రక్తం సకాలంలో అందించడంలో ముఖ్య భూమికను పోషిస్తుందని ఎ.ఎస్.రాజ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సంస్థ అధినేత జి. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని అనేది బాధ్యత అని, ఆ బాధ్యత పదిమందికి ఉపయోగపడేదిలా ఉండాలనే సదుద్దేశంతో మెగా రక్తదాన శిబిరాలను ప్రతి ఏటా రెండు సార్లు ఆగస్టు 15 జనవరి 26న నిర్వహించి తద్వారా ఎంతో మందికి రక్తం అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి ఎ.ఎస్. రాజా, ఎ.ఎస్.రాజా బ్లడ్ బ్యాంక్, మిలీనియం సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పంచామృతాభిషేకం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: శ్రీశారదాపీఠం వార్షికోత్సవాలలో భాగంగా శ్రీవల్లీదేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి ఆధ్వర్యంలో బాలస్వామి పర్యవేక్షణలో శాస్త్ర సభలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శాస్త్ర పండితులను ఉద్దేశించి స్వరూపానందేంద్ర మాట్లాడుతూ నేటి కాలంలో శాస్త్ర పండితులు తగ్గిపోతున్నారని, తర్క, వ్యాకరణ, మీమాంస పండితులందరూ కూడా వేదం నేర్చుకుని వచ్చే తరాన్ని ప్రోత్సహించి వారిని శాస్త్ర పండితులగా తయారు చేసే బాధ్యతను స్వీకరించి అది ఒక యజ్ఞంలా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీ వల్లీదేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారిని రథోత్సవంలో పురవీధులలో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శారదాపీఠం ట్రస్టీలు, ధర్మాధికారి జి. కామేశ్వరశర్మ, పీఠం ఆస్థాన పండితుడు కృష్ణశర్మతో పాటు వందలాదిగా తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

మెరుగైన పెన్షన్ సాధన కోసం కృషి : సీఐటీయూ




గాజువాక, న్యూస్‌లీడర్: స్టీల్ కార్మికులకు మెరుగైన పెన్షన్ సాధించుకోవడం కోసం సీఐటీయూ గెలిపించాలని అఖిలభారత సీఐటీయూ నాయకులు ఎన్. రామారావు అభ్యర్థించారు. ఉక్కు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎస్ఎంఎస్, సీఆర్ఎంపి, ట్రాఫిక్, ఎఫ్ఎండీ తదితర విభాగాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్. రామారావు మాట్లాడుతూ విశాఖస్టీల్ కార్మికులకు పెన్షన్ ఉండాలని 1995లోనే ఎస్ఏబీఎఫ్‌గా 2 శాతం కార్మికుల వేతనాల నుంచి, యాజమాన్యం 2 శాతం కార్మికుడి పెన్షన్ ఖాతాలో జమ అవుతున్నాయని ఆయన అన్నారు. తరువాత కాలంలో రెండు శాతం కార్మికుల వేతనాల నుంచి జమ అవుతున్న యాజమాన్యం మాత్రం పెంచకపోవడానికి వారి విధేయత ఫలమే. అది ఇప్పటికీ మన వేతనం పట్టికలలో ప్రతిబింభిస్తుందన్నారు. ఇలాంటి సమస్యలను పరిష్కరించే విధంగా యాజమాన్యన్ని డిమాండ్ చేసి పెన్షన్ సాధనం కోసం కృషి చేస్తామని, ఫిబ్రవరి 5న జరిగే ఎన్నికలలో సీఐటీయూని గెలిపించాలని ఆయన కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సీఐటీయూ అధ్యక్షులు అయోధ్యరామ్, ప్రధాన కార్యదర్శి వైటీ దాసు, జీఆర్‌కె నాయుడు, సీహెచ్ సన్యాసిరావు, సీఐటీయూ నాయకులు అప్పారావు, వి.డి.వి పూర్ణచంద్రరావు, బి. తాడన్న, ఎం.వి.రమణ, కృష్ణమూర్తి, ముత్యాలనాయుడు, శ్రీనివాసరాజు, మరిడయ్య తదితరులు పాల్గొన్నారు.

మెగా ట్రైనింగ్ ప్రోగ్రామ్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : జేసీఐ విశాఖ వాలీ, జేసీఐ వైజాగ్, జేసీఐ విశాఖ మెట్రో సంయుక్తగా మెగా ట్రైనింగ్ ప్రోగ్రామ్ లయన్స్ కమ్యూనిటీ హాల్‌నందు నిర్వహించారు. రిపబ్లిక్‌డే వేడుకలలో భాగంగా నిర్వహించిన ఈ ప్రోగ్రామ్‌లో ప్రముఖ ట్రైనర్ సతీస్ నలివేటి రిబోట్ యువర్ లైఫ్ అనే అంశం మీద ట్రైనింగ్ ఇచ్చారు. జీవితం అంటే గెలుపోటములు కలయిక, ప్రతి ఓటమిని మరొక గెలుపునకు మెట్టుగా చేసుకొని, ప్రతి గెలుపుని మరో లక్ష్యానికి పునాదిగా చేసుకొని ముందుకు ఎలా నడవాలో, ఉన్నత శిఖరాలని అధిరోహించి తమ లక్ష్యాలను ఎలా సాధించాలో, మంచి ఆహారపు అలవాట్లతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ నూతనోత్సమంతో జీవితాన్ని మళ్ళీ ఎలా సాధించాలో వివరించారు. ఈ ప్రోగ్రామ్‌కి 130 మంది హాజరైయ్యారు. ఈ సమావేశానికి కె.వి.రావు, జేసీ రామరాజు, జీసీ సిద్దార్ధ్, సురేష్ గోంపా తదితరులు పాల్గొన్నారు.





విశాఖపట్నం, న్యూస్‌లీడర్: అక్కయ్యపాలెం ఎన్‌టీస్కూల్ ఆవరణలో మేక్ ఇన్ ఇండియా నినాదం విద్యార్థుల్లోకి తీసుకువెళ్లాలనే ధ్యేయంతో బెస్ట్ సైన్స్

ఎన్‌టీ స్కూల్‌లో మేక్ ఇన్ ఇండియా

అవార్డు గ్రహీత ఎస్‌జీ శ్రీనివాస్ ఉచిత సైన్స్ ప్రయోగాల ప్రదర్శన నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సైన్స్ సబ్జెక్టు ప్రయోగ రూపంలో నేర్పించడం ద్వారా వారికి సైన్స్ పట్ల ఆశక్తి పెరుగుతుందని, ఈ పోటీ ప్రపంచంలో మన పిల్లలకున్న సహజమైన ప్రతిభను ఒక శాస్త్రవేత్త స్థాయికి తీసుకువెళ్ళాలన్నదే నా ప్రయత్నం అన్నారు. ఈ ప్రదర్శనలో కొన్ని నమూనాలు డైనమో, మైక్రో ఫక్షన్ ఫ్రీ ఎంప్లిఫైర్, గాస్ లీక్ డిటెక్టర్, మెటల్ డిటేక్టర్, ఎన్నెన్నో సైన్స్ నమూనాలు ఆకట్టుకున్నాయి, ప్రసంగం ఎంతగానో ఆకట్టుకున్నాయి.

రక్తదానంతో ఆరోగ్యం

డిఎంహెచ్‌వో రమేష్

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: రక్తదానం పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగివుండాలని, రక్తదానం చేస్తే శరీరంలోకి కొత్తరక్తం చేరడంవలన ఆరోగ్యవంతంగా వుంటామని జిల్లా వైద్యశాఖధికారి ఆర్ రమేష్ తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జ్ఞానపురం సెయింట్ పీటర్స్ హైస్కూల్‌లో స్పర్శ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో రక్తదానశిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆయన శిభిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ పూర్వ విద్యార్థులంతా కలిసి స్వచ్ఛంధసంస్థను స్థాపించడమే కాకుండా ఇలాంటి సేవాకార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం చేయడం వలన మీఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా మరొకరికి ప్రాణదానం చేస్తారన్న విషయాన్నికూడా తెలుసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. స్పర్శఅధ్యక్షుడు బొట్టా శ్రీరాములు మాట్లాడుతూ 30సంవత్సరాల క్రితం ఇదే పాఠశాలలో చదువుకుని ఇప్పుడు తన మిత్రులతో కలిసి రక్తదానం చేయడం చాలా ఆనందంగా వుందన్నారు.



రక్తదానంలో పాల్గొన్నవారికి ఎస్‌రాజా బ్లడ్ బ్యాంకు వారి బ్లడ్ కార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో విశాఖ పశ్చిమ ఏసీపీ ఎల్‌అర్జున,సెయింట్‌మేరీస్ డిఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ సిహెచ్ రాజ్‌కుమార్, ఈఎస్‌టీ డాక్టర్ సిహెచ్ రమేష్‌కుమార్, సంస్థప్రధానకార్యదర్శి జి.శ్రీనివాస్, కోశాధికారి పెంటకోట నగేష్, సభ్యులు కాకి శ్రీను, ఖాదర్, మధు, రషీద్, వినయ్, వినోద్, సత్యన్నారాయణ తదితరలు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు సంపూర్ణ సహకారం

ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: జిల్లాలో జర్నలిస్టులకు తమవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం తన ఛాంబర్‌లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ 2018 క్యాలెండరును ప్రవీణ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రిడియేషన్‌తోపాటు ఇళ్ళ స్థలాల సదుపాయం కల్పించేందుకు కృషిచేస్తామన్నారు. ప్రభుత్వపరంగా అన్నిపథకాలనూ జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ అక్రిడియేషన్లు మంజూరుచేయాలని కోరారు. ఇళ్ళ స్థలాల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరడం జరిగింది. నగర అధ్యక్షులు పి. నారాయణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి తమ యూనియన్ నిరంతరం పాటుపడుతుందన్నారు. అందరి సహకారంతోనే ఆయా కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నామన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏ.పి. బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు చింతా ప్రభాకరరావు, ఐంటయ్య, సునీల్, టొప్పన రమేష్, ఎం.ఎస్.ఆర్. ప్రసాద్, శేఖరమంత్రి, ఎ. సాంబశివరావు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

రంగారావుకు కలెక్టర్ అభినందన



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హాస్య నటుడు రంగారావును జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఉత్తమ కమేడియన్ ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు.అలాగే పోలీసు కమిషనర్ టి.యోగానంద్ కూడా రంగారావుకు అభినందనలు తెలిపారు.

డిఫెన్స్ కన్స్యూమర్ సోర్స్ ప్రారంభం



విశాఖపట్నం,న్యూస్ లీడర్: నగరం లోని మేఘాద్రిపేట కాలనీ వాసుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ది డిఫెన్స్ కన్స్యూమర్ రిసోర్స్ సెంటర్‌ను రేర్ అడ్మిరల్ అమిత్ బోస్, కమాండెంట్ ఎస్. గంత్యాయత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ వాసులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కెప్టెన్ కర్మకుమార్, కెప్టెన్ ముదలియర్, కాలనీ అధ్యక్షులు పెంటకోట నరసింహమూర్తి, కార్యదర్శి ఎస్.విశ్వనాథం, ఉపాధ్యక్షులు శ్రీహరి, కోశాధికారి టి.సూర్యారావు, ఐఎస్‌సీఈ ప్రధాన కార్యదర్శి బి.ఎస్.రెడ్డి, మెడ్‌కోరా కార్యదర్శి ఎస్.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విజయా సహకార సంఘం ఆస్తులు, అప్పులు తెలిపాలి

విజయనగరం, న్యూస్‌లీడర్: విజయా సహకార సంఘం యొక్క ఆస్తులు, అప్పులకు సంబంధించిన క్లైయిములు ఏమైనా ఉన్నట్లయితే మార్చి 20వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు లిక్విడేటరు, విజయా సహకార సంఘం, విజయనగరం వారికి తగిన ఆధారాలతో రాత పూర్వకంగా తెలియజేయాలని లిక్విడేటరు టి జ్యోతిలక్ష్మి తెలిపారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ టు గవర్నమెంట్ వారి (జీవోఆర్‌టి నెంబర్ 648, తేదా 25 ఆదేశాల ప్రకారం ది విజయా సహకార సంఘం లిమిటెడ్, నెం. 169, విజయనగర లిక్విడేషన్ చేయుటకు విజయనగరం సబ్ డివిజనల్ సహకార అధికారి కార్యాలయం సహాయక రిజిస్ట్రారు టి జ్యోతిలక్ష్మికు లిక్విడేటరు అధికారాన్ని కల్పించడమైందన్నారు.



కందుల నాగరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్లిపురం రాచపోలమాంబ పరస మహోత్సవం సందర్భంగా ప్రసాదాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై వితరణ చేస్తున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనువాసు, కెఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కందుల నాగరాజు, నలినిదేవీ తదితరులు

-డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్:

మన్యం అభివృద్ధికి వినూత్న పథకాలు



శ్రీకాకుళం/సీతంపేట,న్యూస్‌లీడర్: వినూత్న పథకాలతో ఐ.టి.డి.ఎ. అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఐ.టి. డి.ఎ. పి.ఓ. ఎల్. శివశంకర్ పేర్కొన్నారు. సీతంపేట ఐ.టి.డి.ఎ. ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 69వ గణతంత్రదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెండా ఎగరవేసి, గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పి.ఓ. ఎల్. శివశంకర్ మాట్లాడుతూ మన్యం ప్రాంతంలో విద్య, వైద్యం ఇతర మౌళిక సదుపాయాలతో పాటు పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఐ.టి.డి.ఎ. చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల నివేదికను పి.ఓ. వివరిం చారు. అనంతరం ఉత్తమసేతలు అందిస్తున్న ఉద్యోగులను గుర్తించి 98 మందికి ప్రశంసా పత్రాలను అందజేసారు. 69వ గణతంత్రవేదుకల్లో భాగంగా నిర్వహిం చిన వివిద పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమం లో ఐ.టి.డి.ఎ. వివిద శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

సీఆర్‌పీఎఫ్ దెబ్బకు దిగి వచ్చిన ప్రభుత్వాలు

సీతారాం ఉద్యమాలతో 1098 చైల్డ్‌లైన్‌లో కదలిక

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) చేసిన ఉద్యమాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చాయి. సంస్థ రాష్ట్ర అధ్యక్షులు గొండు సీతారాం ఉద్యమాలతో 1098చైల్డ్ లైన్ చట్టంలో ఎట్టకేలకు మళ్లీ కదలికలు వచ్చాయి. బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాల్యంలోనే భిక్షాటన వంటివి నిర్మూలించేందుకు గాను కేంద్ర ప్రభుత్వం 1098చైల్డ్‌లైన్ స్కీంను అములులోనికి తీసుకొచ్చి దాని కోసం నిధులు మంజూరు చేసేది. అయితే గత ఏడాది నుంచి ఆ సేవలు నీరసించాయి. నిధుల విడుదల కూడా సక్రమంగా లేకపోవడంతో కార్యాచరణ మందగించింది. దీనిని గమనించిన సీఆర్‌పీఎఫ్ అధ్యక్షులు సీతారాం వివిధ తరహాల్లో ఉద్యమాలు, అందోళనలు చేపట్టారు. ఎట్టకేలకు దీనిపై స్పందించిన విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఇక్కడ చైల్డ్‌లైన్ సేవలు ఆగిపోవడం వాస్తవమేనని పేర్కొంటూ, నిధులుకూడా మంజూరు చేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. అయితే అప్పటికీ పూర్తి స్థాయి మార్పు రాలేదు. టోల్‌ఫ్రీ నెంబరులో ఫిర్యాదుల తీసుకోవడం తప్పితే చర్యలు లేనందున సీతారాం మళ్లీ ముందుకు కదిలారు. ఈ సారి రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్‌ల దృష్టికి విషయాన్ని ఆధారాలతో సహా తీసుకెళ్లి పోరాటం కొనసాగించారు. ఎట్టకేలకు స్పందించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 1098సౌత్ రీజియన్ సెంటర్‌పై తీసుకున్న చర్యలతో త్వరలోనే విశాఖ జిల్లాలో సేవలు అందించనున్నట్లు సెంటర్ ప్రతినిధులు ప్రభుత్వానికి లేఖ సమర్పించారు. తద్వారా బాలలకు, ఉద్యమం చేసిన సీఆర్‌పీఎఫ్ సంస్థకు విజయం చేకూరింది. సీతారాం కృషి పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.



గొండు సీతారాం

బాలల సంక్షేమంపై రాజీ పడం...

బాలల హక్కులు, వారి సంక్షేమం విషయంలో సీఆర్‌పీఎఫ్ రాజీ పడే ప్రసక్తి లేదు. చైల్డ్‌లైన్ సేవలు విస్తృతమవుతాయన దానికి తాజా ఉత్తర్వులే నిదర్శనం. ఆ సేవలకు ప్రభుత్వంతో పాటుగా మా సంస్థ కూడా పూర్తి సాయం అందించింది.

వైసీపీ 10వ వార్డు కమిటీ ఎన్నిక



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: వైఎస్సార్‌సీపీ పదవ వార్డు కమిటీ ఎన్నిక ఇక్కడి మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహనరెడ్డి పాదయాత్రకు ప్రజలనుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. వైఎస్సార్ ఆశయ సాధన జగన్ వలనే సాధ్యపడుతుందన్నారు. ఇదిలావుండగా వార్డు కమిటీ అధ్యక్షునిగా గణేష్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలిగా పోలరత్నం, యువజన అధ్యక్షుడిగా పోలిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మొల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మరింత చేరువగా పోలీసు సేవలు



విజయనగరం, న్యూస్ లీడర్: విజయనగరం జిల్లా పోలీసుశాఖ ప్రజలకు మరింతగా సేవలందించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన పోలీసు కమాండ్ కంట్రోల్ రూంను, విజయనగరం పోలీసు వెబ్‌సైట్‌ను జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టరు వివేక్ యాదవ్, ఐ.ఎ.ఎస్. హాజరై, కలెక్టరు ఆఫీసు సమీపంలోగల పోలీసు క్వార్టర్సులో నూతనంగా ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివేక్ యాదవ్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జి. పాలరాజుఆధ్వర్యంలో జిల్లా పోలీసుశాఖ సాంకేతిక పరంగా ఎంతగానో ముందుకు వెళ్తుందన్నారు. గతంలో విజయవాడ డిసిపిగా పనిచేసిన కాలంలో పోలీసు వ్యవస్థలో సిసిటిఎన్ఎస్, పోలీసు డ్యాష్‌బోర్డ్, పోలీసు ఈ-రక్షక్, ఈ-చలానా ప్రారంభించారని, అదే విధంగా నేడు విజయనగరం జిల్లా పోలీసుశాఖలో కూడా కమాండ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేసి, జిల్లా పోలీసులు నిర్వహించే అనేకమైన విధులను, సమాచారాన్ని కంప్యూటరీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

విజయనగరం, న్యూస్‌లీడర్: జిల్లా సాంస్కృతిక మండల అధ్వర్యంలో 69వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు దేశ భక్తిని చాటిచెప్పే అద్భుతమైన ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. చక్కని అభినయాలతోచేసిన నృత్యాలు అలరించాయి. నెల్లిమర్ల బాలయోగి రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు మూడు రంగుల జెండా మనదే, మువ్వెన్నెల జెండా మనదే,కలిసి పాడుదాం, ఒకే కంఠమై, కలిసి నడుద్దాం ప్రగతి బాటలో, జాతీ లేదు, మతమూ లేదు, మనమంతా ఒక్కటే, భారతీయులం అనే దేశభక్తి గీతం ఉత్తేజాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో పురపాలక సంగం అధ్యక్షులు ప్రసాదుల రామకృష్ణ, డిఆర్‌ఓ ఆర్ఎస్ రాజ్‌కుమార్, ఆర్‌డిఓ, జెవి మురళి, ఎస్‌ఇ కార్పొరేషన్ ఇడి రాజు, ఐసిడిఎస్ పిడి ఎఇ రాబర్ట్స్, బిసి కార్పొరేషన్ ఇడి నాగరాణి, వ్యవసాయశాఖ జెడి లీలావతి, డిపిఆర్‌ఓ డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక రాజధాని విశాఖ

సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సాంస్కృతిక రాజధాని విశాఖ అని ప్రముఖ సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ అన్నారు. పాత జైలు రోడ్డు సమీపాన హోటల్ సౌభాగ్యలో సీనియర్ సిటిజన్ నిర్వహించిన గణతంత్ర దినోత్సవ సాంస్కృతిక సంబరాలలో పరుచూరి గోపాలకృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతీ సాంప్రదయాలకు నిలయంగా విశాఖ నిలుస్తాయన్నారు. అన్ని రంగాలకు చెందిన కళాకారులు విశాఖలో ఉన్నారని, అటువంటి కళాకారులకు తగిన గుర్తింపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో నవ చైతన్య నాట్య కళాసమితి బృందం చేసిన జానపద నృత్యాలు, గాయకులు సాయిదేవహర్ష, కె.వి.సురేష్, ప్రసన్న తదితరులు ఆలపించిన గీతాలు ఆహూతులను మంత్రముగ్దులను చేశాయి. కార్యక్రమంలో ఆకెళ్ళ సూర్యనారాయణ, విశాఖ డైరీ ఎం.డి. ఎస్.వి. రమణ, సీనియర్ సిటిజన్ వ్యవస్థాపకులు డా॥బి.ఎం.నాయుడు, పెంటకోట వెంకటరావు, నిర్వాహక కార్యదర్శి, కొణతాల రాజు తదితరులు పాల్గొన్నారు. ముందుగా గాయకులు కె.వి.సురేష్, సాయిదేవహర్షలను అతిధులు ఘనంగా సత్కరించారు.

ఉత్తమ ఉపాధ్యాయునిగా లక్ష్మణరావు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్య సంస్థ (ఎపియుఎస్ఎంఎ) మద్దిలపాలెం శివశంకర్ విద్యాసంస్థలో పనిచేస్తున్న ఉప్పులూరి లక్ష్మణరావును ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో జరగగా రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్ కర్నూలు లోక్‌సభ సభ్యురాలు బుట్టా రేణుక ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సమాజం బాగు పడాలంటే ముఖ్యంగా ఉపాధ్యాయులే కృషే అధికంగా ఉంటుందని తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయుని లక్ష్మణరావు ఘనంగా సన్మానించి మెమోంటో అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎపియుఎస్ఎంఎ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్కూల్ యాజమాన్యం లక్ష్మణరావును అభినందించారు.

రజకులకు ఇస్త్రీ పెట్టల పంపిణీ

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ఎన్టీఆర్ వర్థంతి సందర్భంగా జరిగే 9 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం తూర్పు నియోజక వర్గంలో ఉన్నటువంటి రజకులకు ఇస్త్రీరి పెట్టెలు శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పట్టాభిరామ్ గారు, మాళ్ల అప్పలరాజు, బొట్టా వెంకటరమణ, కాళ్ళ శంకర్, బోర ధనరెడ్డి, బుగత సత్యనారాయణ, ధర్మారావు, గోలగాని పోలరావు, ఒమ్మి పోలరావు, ఒమ్మి అప్పారావు తదితరులు పాల్గొన్నారు



నదిలో పడిన బస్సు: 13 మంది మృతి



ముంబయి:
మహారాష్ట్రలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కోలాపూర్‌లో ప్రయాణీకులతో వెళ్తున్న ఓ బస్సు ప్రమాదవశాత్తు నదిలో పడిపోయింది. ఈ ఘటనలో 13 మందది మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..శుక్రవారం అర్ధరాత్రి గణపతిపూలే నుంచి పుణె వెళ్తున్న ఓ బస్సు కోల్హాపూర్ ప్రాంతంలోని పంచగంగ నదిపై ఉన్న శివాజీ వంతెనపై వెళుతుండగా అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో సమయంలో బస్సులో 16 మంది ప్రయాణిస్తున్నారు. సమాచారమందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. 12 మంది ఘటనాస్థలంలోనే మృతిచెందగా.. మరో వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

అనంతపురంలో అర్ధరాత్రి కలకలం

దొంగల బీభత్సం.. పోలీసుల కాల్పులు



అనంతపురం:
అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు.. తమపైనే దాడి చేయడంతో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ సంఘటన అనంతపురం నగరంలో సంచలనం సృష్టించింది. శుక్రవారం అర్ధరాత్రి ఓ వాహనంలో ఆవుల చోరీకి కొందరు దొంగలు యత్నించారు. విషయం తెలిసి అడ్డుకోబోయిన పోలీసులపై ఆ ముఠా దాడిచేసింది. దీంతో పోలీసులు దుండగులపై ఐదు రౌండ్ల కాల్పులు జరిపారు. దీంతో పోలీసులపై రాళ్ళు రువ్వుతూ దుండగులు పారిపోయారు. పోలీసుల రక్షక్ వాహనం దెబ్బతినడంతో దొంగలను పట్టుకునేందుకు పోలీసులు అంబులెన్స్ ఉపయోగించగా దాన్నికూడా ఢీకొట్టి పారిపోవడంతో స్వల్పంగా దెబ్బతిన్నది. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

ట్రంప్‌తో అఫైర్‌పై నిక్కీహేలీ ఫైర్



ఐరాస, యునైటెడ్ నేషన్స్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారి నిక్కీహేలీకి అఫైర్ ఉందని వచ్చిన వదంతుల నేపథ్యంలో ఆమె ఫైర్ అయ్యారు. ఆ వార్తలను ఆమె తీవ్రంగా ఖండించారు. ట్రంప్‌తో అఫైర్ అని వ్యాఖ్యలు చేయడం చాలా అసహ్యంగా ఉందని అన్నారు. మైకేల్ ఊల్ఫ్ రాసిన 'ఫైర్ అండ్ ఫ్యూరీ' పుస్తకంలో ట్రంప్‌తో నిక్కీకి అఫైర్ ఉందని రాయడంతో ఈ వదంతులు వ్యాపించాయి. ట్రంప్‌తో ప్రెసిడెన్షియల్ విమానంలో, ఓవల్ కార్యాలయంలో నిక్కీ చాలా సేపు ఒంటరిగా గడిపారని ఊల్ఫ్ పుస్తకంలో రాశారు.ఇది పూర్తిగా అబద్ధమని, చాలా అసహ్యంగా, అసభ్యంగా రాశారని నిక్కీ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎయిర్‌ఫోర్స్ వన్‌లో తాను ఉన్నప్పుడు అక్కడ చాలా మంది ఉన్నారని తెలిపారు. అలాగే ఓవల్ కార్యాలయంలో కూడా ట్రంప్‌తో తన రాజకీయ భవిష్యత్తు గురించే మాట్లాడానని, ఎప్పుడూ వ్యక్తిగత విషయాలు మాట్లాడలేదని, అలాగే తాను ఎప్పుడూ అధ్యక్షుడితో ఒంటరిగా లేనని స్పష్టంచేశారు. ఎక్కువ శాతం మంది పురుషులు మహిళల్ని గౌరవిస్తున్నారు.. కొంతమందే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటారని హేలీ అన్నారు. బలమైన వ్యక్తిత్వమున్న మహిళలను హేళన చేయడం అంత సులువు కాదని పేర్కొన్నారు. ట్రంప్ తర్వాత అధ్యక్ష పదవిలోకి వెళ్లబోయేది నిక్కీహేలీ అని, తనను తాను ట్రంప్ వారసురాలిగా భావిస్తోందని 'ఫైర్ అండ్ ఫ్యూరీ' పుస్తకంలో రాయడంతో ఈ అంశంపై గతంలో వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

ఓప్రా విన్‌ఫ్రేకు 3చేతులు..



లాస్‌ఏంజెల్స్: వానిటీ ఫెయిర్ ఫొటోషూట్‌లో జరిగిన ఫొటోషాప్ తప్పిదంతో ట్విటర్‌లో జోక్‌ల మీద జోక్‌లు పేలుతున్నాయి. వానిటీఫెయిర్ మ్యాగజైన్ ఏటా అవార్డుల సమయంలో హాలీవుడ్ సెలబ్రిటీలతో కవర్ పేజీ ప్రచురిస్తుంది. అలా ప్రచురించడం ఇది 24వ సారి. ఈసారి మ్యాగజైన్ కవర్‌పేజీ కోసం తీసిన ఫొటోల్లో ఫొటోషాప్ తప్పిదం అందరినీ నవ్విస్తోంది. హాలీవుడ్ సెలబ్రిటీలైన ఓప్రా విన్‌ఫ్రేకు 3చేతులు ఉన్నట్లుగా, రీస్ విథర్‌స్పూన్‌కు మూడు కాళ్లు ఉన్నట్లుగా ఫొటోలు వచ్చాయి. ఈ ఫొటోషూట్ ప్రముఖ ఫొటోగ్రాఫర్ అన్నీ లీబోవిట్జ్ చేయడం గమనార్హం.

మ్యాగజైన్ కవర్‌పేజీ ఫొటోలో రీస్ విథర్‌స్పూన్‌కు మూడు కాళ్లు ఉన్నట్లుగా కన్పిస్తోంది. మరో ఫొటోలో ఓప్రా విన్‌ఫ్రేకు మూడు చేతులు కన్పిస్తున్నాయి. తన నడుముపై ఒక చెయ్యి, ఒళ్లో మరో చెయ్యి పెట్టుకున్నారు.. మూడో చెయ్యి పక్కన ఉన్న రీస్ నడుము చుట్టూ వేసినట్లు కన్పిస్తోంది. ఓప్రా మూడో చెయ్యి ఫొటోషాప్ తప్పు అని తెలిపిన వానిటీ ఫెయిర్, రీస్ మూడో కాలు మాత్రం తన డ్రెస్ లైనింగ్ వల్ల అలా వచ్చిందని వెల్లడించింది. దీనిపై రీస్, ఓప్రాలతో పాటు పలువురు సెలబ్రిటీలు కూడా జోక్ చేస్తూ ట్వీట్లు చేశారు. ఇక నెటిజన్ల జోక్‌లకు కొదవే లేదు.

అర్ధరాత్రి మావోయిస్టుల ఘాతుకం

ఇద్దరి దారుణ హత్య
రోడ్డుపై వాహనాలకు నిప్పు



భద్రాద్రి
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం భూపతిరావుపేట సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి మావోయిస్టులు హల్‌చల్ చేశారు. ఇన్‌ఫార్మర్ల నెపంతో ఒకరిపై కాల్పులు జరపగా, మరొకరిని గొడ్డలితో నరికి చంపారు. గ్రామ శివారు గోదావరి ఒడ్డున గిరిజన సొసైటీ పేరుతో ఇసుక క్వారీ నడుస్తోంది. ఇక్కడికి వచ్చిన మావోయిస్టులు నాలుగు లారీలు, మూడు జేసీబీలు, ఒక డోజర్, ఒక ట్రాక్టర్‌ను దహనం చేశారు.

అనంతరం జానంపేట పంచాయతీ సుందరయ్యనగర్‌కు (వలస గొత్తికోయ గ్రామం) చెందిన మడివి రమేష్, జోగయ్యలను పోలీస్ ఇన్‌ఫార్మర్లుగా భావించారు. వీరిలో రమేష్‌పై కాల్పులు జరిపారు. జోగయ్య(42)ను గొడ్డలితో నరికి చంపారు. ఈ ప్రాంతంలో మావోయిస్టు పార్టీ మణుగూరు కమిటీ పేరుతో లేఖలు వదిలారు. 45 మంది మావోయిస్టులు ఈ ఘటనలో పాల్గొన్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న వెంటనే మణుగూరు డీఎస్పీ సాయి బాబా ఏడూళ్ల బయ్యారం పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. సమాచారాన్ని సేకరిస్తున్నారు. పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

ఉ.కొరియా అథ్లెట్లకు కిమ్ బంపర్ ఆఫర్!

గెలిచిన వారికి ఉద్యోగాలు, ఇళ్లు



ప్యాంగ్యాంగ్: ఉత్తర కొరియా అథ్లెట్లకు ఆ దేశాధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ బంపర్ ఆఫర్ ప్రకటించారు. ఫిబ్రవరి 9 నుంచి దక్షిణ కొరియాలో శీతాకాల ఒలింపిక్స్ జరగనున్న సంగతి తెలిసిందే. ఈ ఒలింపిక్స్ నేపథ్యంలో రెండేళ్లలో తొలిసారిగా ఉ.కొరియా, ద.కొరియా మధ్య స్నేహపూర్వక చర్చలు కూడా జరిగాయి.అయితే ఈ ఒలింపిక్స్‌లో గెలిచిన ఉత్తర కొరియా అథ్లెట్లకు ఇళ్లు, మెర్సిడెస్ బెంజ్ కార్లు, ఉద్యోగాలు బహుమతిగా ఇస్తామని కిమ్ తాజాగా ప్రకటించారు. బంగారు పతకం గెలిస్తే బెంజ్ కారు, ఓ ఫ్లాట్ బహుమతిగా ఇస్తానన్నారు. సాధారణ పతకాలు గెలిచిన వారికి జ్ఞాపికలతో పాటు క్రీడల నుంచి రిటైర్ అయ్యాక ఉద్యోగాలు ఇప్పిస్తానని ప్రకటించారు.

ఏటా ఒలింపిక్స్‌లో పాల్గొనే సామర్థ్యం ఉన్న నలుగురు చిన్నారులను ఎంపిక చేసి వారికి కఠిన శిక్షణ ఇప్పించి ఉత్తర కొరియా రాజధాని ప్యాంగ్యాంగ్‌కు పంపిస్తారు. వారికి 20 ఏళ్లు వచ్చే వరకు పెళ్లి చేసుకునేందుకు అనుమతి కూడా ఇవ్వరు. కానీ వారికి జీతం, భోజన సదుపాయం అన్నీ కల్పిస్తారని మాజీ అథ్లెట్ లీజి యంగ్ తెలిపారు. కిమ్ జోంగ్ ఉన్ పాలనలో అథ్లెట్ల జీవనశైలి మెరుగుపడుతోందని పేర్కొన్నారు. కిమ్‌కు స్కీయింగ్, బాస్కెట్ బాల్ అంటే చాలా ఇష్టమని అందుకే క్రీడల పట్ల ఆసక్తి ఉన్న వారిని ప్రోత్సహిస్తుంటారని చెప్పారు.

ఒలింపిక్స్‌లో ఉత్తర కొరియా అథ్లెట్లు పతకాలు గెలిస్తే వారి జీవితమే మారిపోతుంది. అథ్లెట్లు, వారి కుటుంబసభ్యులు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు పడకుండా కిమ్ చర్యలు తీసుకుంటారు. సమ్మర్ ఒలింపిక్స్‌లో ఉత్తరకొరియాకి చెందిన అథ్లెట్లు 16 స్వర్ణ పతకాలతో కలిపి 56 పతకాలు సాధించారు. ఫిబ్రవరి 9 నుంచి 25 వరకు శీతాకాల ఒలింపిక్స్ జరగనున్నాయి.

హైవేలపై ప్రమాదాలకు టోల్‌ఫ్రీ నంబరు

త్వరలో తీసుకురానున్న కేంద్ర ప్రభుత్వం



ఢిల్లీ: మన దేశంలో నిత్యం ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇక జాతీయ రహదారులపై అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. అతివేగం, మద్యం, నిద్రమత్తులో ప్రయాణాల వల్ల జాతీయ రహదారిపై ఈ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అయితే ఈ ప్రమాదాల గురించి పోలీసులకు, అంబులెన్స్‌లకు చేరేలోపే చాలా ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. ఇలాంటి వాటిని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం ఓ ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్‌ను తీసుకురానుంది. హైవేలపై ప్రమాదాల గురించి చెప్పేందుకు జాతీయ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఏఐ) '1033' హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేస్తోంది. ఫిబ్రవరి చివరి వారంతో దీన్ని అందుబాటులోకి తీసుకురానుంది.

'ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే అన్ని పనులు పూర్తయ్యాయి. హైవేలపై ప్రమాదానికి గురయ్యే బాధితులకు త్వరిత సాయం అందించేందుకు, వారిని త్వరగా సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఈ హెల్ప్‌లైన్‌ను తీసుకొస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నాం' అని ఎన్‌హెచ్ఏఐ ఛైర్మన్‌దీపక్‌కుమార్ మీడియాకు తెలిపారు. అంతేగాక.. ఈ టోల్‌ఫ్రీ నంబర్‌గురించి అందరికి తెలియజేసేలా విస్తృత ప్రచారం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రమాదాలే గాక.. రోడ్ల నిర్వహణ గురించి కూడా ఈ హెల్ప్‌లైన్‌ద్వారా ఫిర్యాదు చేయవచ్చట.

దేశ రహదారి నెట్‌వర్క్‌లో కేవలం 2శాతం మాత్రమే జాతీయ రహదారులు. అయితే వీటిపై జరిగే ప్రమాదాలు మాత్రం చాలా ఎక్కువ. 2016లో ఈ జాతీయ రహదారులపై జరిగిన ప్రమాదాల్లో 52వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. లక్షన్నర మంది గాయపడ్డారు.

మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ హతం



ఛండీగఢ్: పంజాబ్‌లో మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ అయిన విక్కీ గౌండర్ ఎన్‌కౌంటర్‌లో హత మయ్యాడు. రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ జిల్లాలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో నభా జైలు బద్దలు కొట్టిన ఘటనకు సంబంధించి కీలక సూత్రధారి ప్రేమా లోహారియా కూడా మరణించాడు. గతంలో విక్కీ ఫేస్‌బుక్‌లో యాక్టివ్‌గా ఉండేవాడు. పోలీసులు తనపై చేసిన ఆరోపణలపై సోషల్‌మీడియా వేదికగా సవాలు చేసేవాడు. జైలు నుంచే ఫేస్‌బుక్‌లో పోస్టులు చేసేవాడు. అంతేకాకుండా తాను జైల్లో ఉండే హత్యలు చేయించానని వాటికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు కూడా గతంలో సోషల్‌మీడియాలో పోస్ట్ చేసి సంచలనం సృష్టించాడు. 20 16 నవంబరులో దజను మంది నభా జైలుపై దాడిచేసి అక్కడి నుంచి విక్కీ తప్పించుకునేలా చేశారు. అప్పుడు జైలు నుంచి ఇద్దరు ఉగ్రవాదులు, నలుగురు గ్యాంగ్‌స్టర్లు తప్పించుకుని పారిపోయారు. విక్కీ అసలు పేరు హర్జిందర్ భుల్లర్. పంజాబ్‌లోని లంబి ప్రాంతంలో సరావన్ బోధ్లా అతడి స్వగ్రామం.

శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఈ గ్యాంగ్‌స్టర్లు చనిపోవడంతో పాటు మరో క్రిమినల్ గాయపడ్డాడు. మరొకరిని పోలీసులు అరెస్ట్ చేశారు.ఇద్దరు పోలీసులు కూడా గాయాలపాలయ్యారు.

విక్కీని, అతడి అనుచరుడు లోయారియాను ఎన్‌కౌంటర్‌లో మట్టుబెట్టడంపై పంజాబ్ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్ హర్షం వ్యక్తంచేశారు. డీజీ సహా ఆపరేషన్‌లో పాల్గొన్న పోలీసు అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు.

అబ్బాయిల బైక్ ఎక్కొద్దు

తమ విద్యార్థినులకు కేరళ కాలేజీ ఆదేశం



కేరళ:
అబ్బాయిల బైక్‌లు అమ్మాయిలు ఎక్కకూడదని, అలా ఎక్కాలంటే తల్లిదండ్రుల అనుమతి పత్రాన్ని కాలేజీలో ఇవ్వాలంటూ కేరళలోని పతానంతిట్టాలో ఉన్న మౌంట్ జియోన్ లా కాలేజీ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కళాశాలలో నోటీసులు కూడా విడుదల చేసింది. అయితే ఆ ప్రాంత పోలీసుల ఆదేశం మేరకు తాము ఈ నోటీసులు జారీ చేసినట్లు కాలేజీ ప్రిన్సిపాల్ పాల్ గోమెజ్ చెబుతున్నారు.

'మా కాలేజీలో అమ్మాయిలు, అబ్బాయిలు కలిసి ఒకే బండి మీద రావడంపై ఎలాంటి నిషేధం లేదు. కానీ స్థానిక పోలీసులు విద్యా సంస్థలకు ఇచ్చిన ఆదేశాల మేరకు కొత్తగా ఈ నిషేధాన్ని విధించాం' అని ఆయన అన్నారు.

అయితే దీనిపై పతానంతిట్టా పోలీసులు మరోలా స్పందించారు. తాము ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదంటూ ప్రిన్సిపాల్ వ్యాఖ్యలను ఖండించారు. దీనిపై ప్రిన్సిపాల్ మరోసారి స్పందిస్తూ ఇంజనీరింగ్ కాలేజీ నుంచి వచ్చిన కొన్ని ఫిర్యాదుల మేరకు జనవరి 11న నోటీసులు జారీ చేశామని, తర్వాత విద్యార్థులు నిరసన తెలపడంతో నోటీసును వెనక్కి తీసుకున్నామని అన్నారు.పోలీసుల ఆదేశాలు అంటూ ముందు చేసిన వ్యాఖ్యలపై ఆయన ఎలాంటి వివరణ ఇవ్వకపోవడం గమనార్హం.

పురుషులకు ఉచిత గ్యాస్ సిలిండర్!

మహిళలేని నిరుపేద కుటుంబాలకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన వర్తింపు యోచన

ఢిల్లీ:
నిరుపేద కుటుంబాల్లోని మహిళలకు గ్యాస్ కనెక్షన్‌తో పాటు ఒక సిలిండర్‌ను ఉచితంగా అందించే ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన(పీఎంయువై)ను పురుషులకూ వర్తింపజేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 3.31 కోట్ల నిరుపేద (బీపీఎల్) కుటుంబాల్లోని మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధిపొందారు. ఈ పథకంలో కుటుంబంలోని మహిళ మాత్రమే అర్హురాలిగా గుర్తించినందున వారి పేరుతోనే గ్యాస్ కనెక్షన్, సిలిండర్ అందజేశారు. అయితే, మహిళ లేని లేదా మహిళ అనారోగ్యంగా ఉన్న నిరుపేద కుటుంబంలో పురుషుడి పేరుతో గ్యాస్ కనెక్షన్ మంజూరుచేయాలని ప్రభుత్వం యోచిస్తోందని ఓ అధికారి వెల్లడించారు. ఇలాంటి కుటుంబాల సంఖ్య గణనీయంగానే ఉందనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో నిరుపేద కుటుంబంలోని పురుషులకు గ్యాస్ కనెక్షన్, సిలిండర్ అందజేసేందుకు వీలుగా సామాజిక-ఆర్థిక కుల గణన (ఎస్ఈసీసీ) జాబితాలో వారి పేర్లను చమురు మంత్రిత్వ శాఖ చేర్చనుంది. సామాజిక-ఆర్థిక కుల గణనలో పేరు ఉన్న వారే పీఎంయూవైకి అర్హులవుతారు. అలాగే ఈ పథకానికి ప్రస్తుతం కేటాయించిన రూ.4800 కోట్ల నిధులను రూ.8వేల కోట్లకు పెంచాలని కేంద్ర కేబినెట్‌ను కోరనుంది.

ముంబయిలో భారీ అగ్నిప్రమాదం



ముంబయి: మహారాష్ట్ర రాజధాని ముంబయిలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గోరేగావ్ తూర్పు ప్రాంతంలోని ఓ ఫ్యాక్టరీలో శనివారం ఉదయం పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి,. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయకచర్యలు చేపట్టారు. 15 అగ్నిమాపక యంత్రాలతో మంటలను అదుపు చేసేందుకు యత్నిస్తున్నారు. కాగా.. ఇప్పటివరకు ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని తెలుస్తోంది. అగ్ని ప్రమాదం ఎలా జరిగిందన్న విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.కాగా.. గత నెలలో ముంబయిలోని కమలా మిల్స్ భవన సముదాయంలో ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. రూఫ్‌టాప్‌లో ఉన్న పబ్‌లో మంటలు చేలరేగి 14 మంది మృతిచెందారు.

జాతీయ జెండాకు అవమానం!


విజయవాడ: నగరంలో శనివారం నిర్వహించిన ఆలిండియా సివిల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో జాతీయ జెండాకు తీవ్ర అవమానం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జాతీయజెండాతోపాటు, శాప్ జెండాను, క్రికెట్ టోర్నమెంటు జెండాను ఆవిష్కరించాల్సి ఉండగా.. జాతీయ జెండాను ఆవిష్కరిస్తుండగా.. తాడు సరిగ్గా ఊడి రాకపోవడంతో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయకుండానే.. శాప్, క్రికెట్ టోర్నమెంట్ జెండాలను ఆవిష్కరించి సీఎం చంద్రబాబు సెల్యూట్ చేసి.. జాతీయ గీతాన్ని ఆలపించారు. తర్వాత జాతీయజెండా దిమ్మను అక్కడినుంచి అధికారులు తొలగించారు. జాతీయ జెండా ఆవిష్కరించకుండా సెల్యూట్ చేయడం, జాతీయ గీతాన్ని ఆలపించడం నిబంధనలకు విరుద్ధం. కానీ సీఎం, ఐపీఎస్ అధికారుల సమక్షంలోనే ఈ ఘటన జరగడం అక్కడివారిని విస్మయ పరిచింది. జాతీయ జెండా దిమ్మెను తొలగించిన విషయాన్ని మీడియా కవర్ చేయడంతో విమర్శలు రాకుండా.. మళ్లీ జాతీయజెండాను సరిచేసి యథాస్థానంలో దిమ్మెను నిలబెట్టారు. నిన్న (శుక్రవారం) గణతంత్ర దినోత్సవ వేడుకల్లోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొనకపోవడం సర్వత్రా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఒక సీఎం జాతీయ పండుగలో పాల్గొనకపోవడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలోనే ఈరోజు టోర్నమెంటు ప్రారంభోత్సవంలో చంద్రబాబు, అధికారుల సమక్షంలోనే జాతీయ జెండాకు అవమానం జరగడం విమర్శలకు తావిస్తోంది.

72 వ రోజుకు జగన్ పాదయాత్ర



నెల్లూరు: ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోవాలనే లక్ష్యంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో కొనసాగుతోంది. 72వ రోజు శనివారం సూళ్లూరుపేట నియోజకవర్గం ఓజిలి మండలం చిలమానుచేను క్రాస్‌రోడ్డు నుంచి వైఎస్ జగన్ పాదయాత్రను ప్రారంభించారు. ప్రజల గోడు వింటూ ముందుకుసాగుతున్న జననేత జగన్.. గుర్రంకొండలో దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.అటు నుంచి ఆర్మేనుపాడు చేరుకున్న ఆయనకు ప్రజలు, మహిళలు పెద్దసంఖ్యలో ఘనస్వాగతం పలికారు. ఆర్మేనుపాడులో వైఎస్ జగన్ పార్టీ జెండాను ఆవిష్కరించనున్నారు. అనంతరం భోజన విరామం తర్వాత కాండ్ర గ్రామం దగ్గర గూడూరు నియోజకవర్గంలోకి పాదయాత్ర అడుగుపెట్టనుంది. అక్కడి నుంచి వెంకటేశుపల్లి మీదుగా తిమ్మసముద్రం క్రాస్ రోడ్డు వరకు వైఎస్.జగన్ ప్రజాసంకల్పయాత్ర సాగనుంది.

'పద్మావత్' థియేటర్‌పై పెట్రోల్ బాంబు



బెళగావి : వివాదాస్పద సినిమా 'పద్మావత్'ను ప్రదర్శిస్తున్న థియేటర్‌పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి బైక్‌పై వచ్చిన దుండగులు పెట్రోలు నింపిన ఓ సీసాను ప్రకాశ్ థియేటర్‌పైకి విసిరారు. దీంతో థియేటర్ బయట పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. అయితే అదృష్టవశాత్తూ ఎవరూ గాయపడలేదు. ప్రేక్షకులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

'పద్మావత్' సినిమాపై రాజ్‌పుట్ సామాజిక వర్గం అభ్యంతరం వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. చరిత్రను వక్రీకరిస్తూ ఈ సినిమా తీశారని రాజ్‌పుట్ కర్ణిసేన ఆరోపిస్తోంది.







కృష్ణను గుర్తుచేస్తోన్న మహేష్

ప్రస్తుత రోజుల్లో సినీ వారసులు వారి తండ్రుల స్టైల్ ను కాకుండా వారికంటూ ఒక సపరేట్ స్టైల్ లో స్టార్ డమ్ ని సెట్ చేసుకున్నారు. ఏదైనా సినిమాలో సన్నివేశం అవసరమైతే అప్పుడపుడు ఫాథర్స్ ని ఇమిటేట్ చేయడానికి ట్రై చేస్తూ ఆకట్టుకుంటారు. కానీ సాధారణంగా వారి సొంత స్టైల్ తో సినిమాలు చేస్తున్నప్పుడు వారి తండ్రుల తాతల పోలికలు కనిపించడం చాలా రేర్. అయితే రీసెంట్ గా మహేష్ బాబు వర్క్ కూడా సేమ్ కృష్ణ గారిలానే అనిపించిందని అందరు అనుకుంటున్నారు. రీసెంట్ గా మహేష్ భరత్ అనే నేను సినిమాలోని ఫస్ట్ ఒత్ అనే ఒక ఆడియో ని రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే మహేష్ ఎప్పుడు తన ఫాథర్ క్యారెక్టర్ ని అంతగా కావాలని ఇమిటేట్ చేయలేదు. కానీ కొన్ని సార్లు మహేష్ డైలాగ్స్ లో కృష్ణ గారి తాలూకు డైలాగ్ డెలివరీ కనిపిస్తుంటుంది. అయితే ఇప్పుడు అలాగే మహేష్ ఫస్ట్ ఓత్ లో కృష్ణ గారిని గుర్తు చేశాడు అని చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు. అల్లూరి సీతారామరాజు సినిమాలో దేశం కోసం చెప్పే డైలాగ్స్ లోని టోన్ మహేష్ వాయిస్ కి కొంచెం ఈక్వల్ గా మ్యాచ్ అయ్యిందే అని మరికొందరు చర్చించుకుంటున్నారు. మొత్తానికి మహేష్ ఫాథర్ కి తగ్గట్టుగా సినిమాలను చేస్తూ ఆయన వారసుడిగా మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నాడు. మరి ఆ సినిమా ఏ స్థాయిలో విజయాన్ని అందుకుంటుందో చూడాలి.















Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖ రూరల్

ఎస్ఐ ఈశ్వరరావుకు ఉత్తమ సేవా పురస్కారం



బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మండల ఇన్‌చార్జ్ ఎస్ఐ దాసరి ఈశ్వరరావుకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. రిపబ్లిక్‌డే సందర్భంగా విశాఖలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఈశ్వరరావుని పలువురు అభినందించారు.

విశాఖపట్నం ఆదివారం 28-1-2018

తీరిన ట్రాఫిక్ సమస్య



సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభిస్తున్న దృశ్యం

మాడుగుల, న్యూస్‌లీడర్:
మండలంలోని కేజేపురం గ్రామంలో పాలగెడ్డ బ్రిడ్జీ దగ్గర నుంచి మరిడమ్మ గుడి పాదాల వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ పెంటకోట అప్పారావు ఆధ్వర్యంలో పంచాయతీ సభ్యులు, ఏపీఎస్ అప్పారావు, మద్దాల ప్రసాద్, ఆదారి మహాలక్ష్మినాయుడు, నందం శ్రీనివాసరావు, శరగడం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ముందుగా సర్పంచ్ పెంటకోట అప్పారావు ఆధ్వర్యంలో మరిడిమాంబ ఆలయంలో ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే కేజేపురం గ్రామంలోకి తొందరగా చేరుకోవడానికి ఈ సీసీ రోడ్డు ఉపయోగపడుతుందని పెంటకోట అప్పారావు తెలియజేశారు. ప్రస్తుతం ఈ సీసీ రోడ్డు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని, మిగతా నిధులు త్వరలోనే అధికారులు మంజూరు చేస్తారని ఆయన తెలిపారు. మట్టితో, గతుకులతో ఉన్న ఈ రోడ్డులో రైతులకు చెరకు తోలడానికి తీవ్ర ఇబ్బందులు పడేవారని, సీసీ రోడ్డు నిర్మాణం ద్వారా కేజేపురం గ్రామంలో ఉన్న ట్రాఫిక్ సమస్య, రైతుల కష్టాలు పూర్తిగా తీరుపోతాయని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపేటి జోగినాయుడు, ఆదారి బాబ్జి, ఆదారి సన్యాసినాయుడు, వీకేపి అప్పారావు పాల్గొన్నారు.

మండల సమావేశం రసాభస

అనకాపల్లిరూరల్, న్యూస్‌లీడర్:
మండలంలో అసంపూర్తిగా ఉన్న పనులపై ఆగ్రహం, మండల సమావేశం అని తెలిసి కూడా గంటకు పైగా ఆలస్యంగా వచ్చిన మండల అధికారులపై ఎంపీపీ కొణతాల వెంకట సావిత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీపీ. దీనిలో ప్రధానంగా వందకోట్లకు పైగా ఖర్చు పెట్టి కూడా ఇప్పటికీ తాగునీరు అందించకపోవడం విడ్డూరమని పలువురు ఆరోపించారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో జరిగిన మండల సమావేశంలో వైసీపీకి చెందిన గొర్లి సూరిబాబు మాట్లాడుతూ అర్థాంతరంగా వదిలేసిన బీటీ రోడ్ల వాహనచోదకులకు, పాదచారులకు ప్రమాదాలకు గురవుతున్నారని వాపోయారు. అలాగే తాగునీరు సరఫరా విషయంలో ఇప్పటి వరకు ఎన్ని గ్రామాలకు అందించారని స్పష్టత లేదని నిలదీశారు. అంతేకాకుండా రైతులకు రుణమాఫీ 30శాతం కూడా రాలేదని రాని వారు ఏం చేయాలన్నది దానిపై కూడా ఎటువంటి స్పష్టత ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదు సరికదా అర్థాంతరం ఎన్ఎంఆర్ కార్మికులను నిలుపుదల చేయడంపై ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధి వహిస్తుందో అర్థమవుతుందన్నారు. అలాగే మండలంలో ఎల్‌పీసీలు ఇచ్చేందుకు ఏ విధమైన చర్యలు చేపడుతున్నారని, విలీన గ్రామాల్లో అయితే 600 పట్టాలకు పైగా పంపిణీకి సిద్ధంచేశారని దాంట్లో పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి అర్హులైన వారికి మాత్రమే పట్టాలు ఇవ్వాలని చాలా వరకు గృహాలున్నవారికి మాత్రమే పట్టాలు మంజూరు చేశారని దీనిపై దర్యాప్తు చేసి పట్టాలు ఇవ్వాలన్నారు. సంపతిపురం ఉద్యానశాఖ కోసం భూసేకరణ చేపట్టిందని అందులో అవకతవకలున్నాయని రీసర్వే జరపాలని కోరారు. దీనిపై తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ త్వరలోనే దీనిపై అవసరమైతే రీసర్వే జరుపుతామన్నారు. అలాగే మండలంలో ఎల్‌పీసీలు కావాలనుకునేవారు 388 జీవోను ఆధారంగా మార్చి 31 లోగా దరఖాస్తు చేసుకొని ఉన్నట్లయితే వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్థాంతరంగా ఆగిపోయిన రికార్డుల స్వచ్ఛీకరణ జేసీ ఆదేశాల మేరకు నలుగురు సర్వేయర్లను నియమించడం జరిగిందని ఫిర్యాదులు ఎక్కువగా ఉన్న గ్రామాల సైతం త్వరలోనే సర్వేయర్లు నియమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లెల గంగాభవాని, వైస్ ఎంపీపీ గొర్లి అప్పలరాజు, అన్నిశాఖలకు చెందిన అధికారులు, ఎంపీటీసీలు శెట్టి వెంకటరమణ, తేలపోలు గోవింద, రాపేటి రాము, అండిబోయిన అప్పలరాజు, నందారపు సూరిబాబు, చక్రక్రాంతి, మామిడి లక్ష్మి, అలివేలుమంగ, సర్పంచ్‌లు నారిపిన్ని వెంకటరమణ, మళ్ల సాయిలక్ష్మి, కర్రి దేముడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ కొణతాల వెంకటసావిత్రి

కమ్యూనిటీ భవనాలకు శంకుస్థాపన

మాడుగుల, న్యూస్‌లీడర్:
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తుందని మాడిగల టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు అన్నారు. శనివారం ఉదయం మాడుగుల మండలంలో కాగిత, ఎల్.పొన్నవోలు గ్రామాలలో కమ్యూనిటీ భవనాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క భవనానికి ఐదు లక్షల రూపాయల చొప్పున రూ.10లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. మాడుగుల మండలంలో ఇప్పటికే కోట్లాది రూపాయలతో రహదారుల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, అలాగే ప్రతీ గ్రామంలోను సీసీ రోడ్లు, అంగన్వాడీ భవనాలు, కమ్యూనిటీ భవనాలు, మంచినీటి బోర్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రూరల్ జిల్లా ఉపాధ్యక్షుడు అద్దేపల్లి జగ్గారావు, ఎంపీపీ ఓంద్రు గంగమ్మ కృష్ణ, సీడీసీ చైర్మన్ మజ్జి తాతబాబు, ఎంపీటీసీలు ఉండూరి దేముడు, నందారపు సన్యాసిరావు, మైచర్ల సన్యాసిరావు, ఏదిరి ఈశ్వరరావు, మండల మహిళా అధ్యక్షురాలు కర్రి నాగమణి, ఆళ్ల శివకుమార్, ఆళ్ల సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న రామానాయుడు

ఆర్టీఓ ఖాన్‌కు పురస్కారం



అనకాపల్లి ఆర్డీవో ఏకే ఖాన్‌కు గణతంత్ర దినోత్సవ పురస్కారం లభించింది. విధినిర్వహణలో అంకితభావం కనబరుస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు విశేష కృషి చేస్తున్నందుకు గాను జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సదరు పురస్కారాన్ని అందజేశారు. ఆయనకు అవార్డు రావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.
-న్యూస్‌లీడర్, అనకాపల్లి

కొణతాల దీక్షకు మద్దతుగా శిబిరాలు



మునగపాకలో దీక్షలు చేస్తున్న దృశ్యం

మునగపాక, న్యూస్‌లీడర్:
విశాఖకు రైల్వే జోన్ కేటాయించాలని కోరుతూ, ఇంకా ఉత్తరాంధ్రలో పలు సమస్యల పరిష్కారానికి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ రైలు దీక్షలు చేపట్టిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా కొణతాల దీక్షకు మద్దతు రాము మిత్రమండలి, కొణతాల అభిమానుల అధ్వర్యంలో శనివారం మునగ పాక హైస్కూల్ సమీపంలో రిలే దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షా శిబిరాన్ని పెంటకోట రాము, భీశెట్టి రాము, ఎంఎం నాయుడులు ప్రారంభించారు. మొదటిరోజు దీక్షలో శరగడం సముద్రాలు, బొద్దేడ వెంకన్న, దొడ్డి రమణ,, మళ్ల సంతోష్, దాడి చిన్నారావు, ఆదారి రామారావు తదితరులు కూర్చున్నారు. రెండురోజుల పాటు ఇక్కడ కొణతాల దీక్షకు మద్దతుగా రిలే దీక్షలు చేస్తామని రాము చెప్పారు. అలాగే విశాఖకు రైల్వే జోన కావాలని కోరుతూ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు.

ఏఎస్ఐ దేముడునాయుడికి ఉత్తమ సేవా పురస్కారం



మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల పోలీసుస్టేషన్‌లో ఐదు సంవత్సరాలుగా పనిచేస్తూ మంచి అధికారిగా గుర్తింపు పొందిన ఏఎస్ఐ కన్నూరి దేముడు నాయుడిని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ గణతంత్ర దినోత్సవం రోజున అభినందించి ఉత్తమ సేవా అవార్డును అందించారు. చీడికాడ మండలం శిరిజాం గ్రామానికి చెందిన నాయుడు మాడుగులలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించడమే కాకుండా ప్రజలతో మంచి సంబంధాలు కొనసాగించి తన సేవలతో అధికారుల మన్ననలు పొందారు. ఉత్తమ సేవా పురస్కారం పొందిన కన్నూరి దేముడునాయుడిని అభినందిస్తూ మాడుగుల సర్పంచ్ దంగేటి వెంకటలక్ష్మి, దంగేటి సూర్యారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కోట్నీ వరహాల రాజు, భారత నిర్మాణ సేన అధ్యక్షుడు గౌరీపట్టపు మహేష్‌కుమార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

దివ్యాంగ బాలుడికి ఫించన్ మంజూరుకు వినతి

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్:
తల్లిదండ్రులను కోల్పోయి అంగవైకల్యంతో జీవిస్తున్న తన మనమడుని ఆదుకోవాలని రాజాం గ్రామానికి చెందిన కంఠంరెడ్డి చెన్నయ్య స్థానిక తహశీల్దార్ కేవివి శివను కోరారు. తన కొడుకు,కోడలు 2011లో ప్రమాదవ శాత్తూ మృతి చెందారని, వారికి ఇద్దరు కుమారులు కాగా గణేష్ పుట్టుకతోనే పోలియో ఉండడంతో కుడికాలు, చెయ్యి పనిచేయడం లేదని తాను కూలిపని చేసుకుని వీరిని పోషిస్తున్నట్లు తెలిపారు. సదరన్ ధృవపత్రం లేకపోవడంతో తన మనమడుకి దివ్యాంగ ఫించన్ మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. దీనికి స్పందించిన తహశీల్దార్ శివ మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణకు సమస్యను వివరించి, దివ్యాంగుడైన గణేష్‌కు చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడ్స్ ద్వారా సదరన్ సర్టిఫికెట్ మంజూరుకు చర్యలు చేపట్టాలని సూచించారు. సదరన్ సరిఫికెట్ రాగానే ఫించన్ మంజూరుకు కృషి చేస్తానని తహశీల్దార్ హామీ ఇచ్చారు.



తహశీల్దార్‌కి విన్నవిస్తున్న బాలుడి తాత

ఎంపీపీగా గౌరీలక్ష్మి బాధ్యతలు స్వీకరణ

మునగపాక, న్యూస్‌లీడర్:
మునగపాక ఎంపీపీగా వైసీపీకి చెందిన దాసరి గౌరిలక్ష్మి ఇటీవల ఎన్నిక కాబడిన సంగతి తెలిసిందే. ఈ మేరకు గౌరీలక్ష్మి శనివారం మండల పరిషత్ కార్యాలయంలో గల తన ఛాంబర్‌లో పూర్తిస్థాయిలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త బొద్దేడ ప్రసాద్,మాజీ వైస్ ఎంపీపీ మళ్ల నాగసన్యాసిరావు, ఎంపీటీసీలు ఇళ్ల శిరీషనాగేశ్వరరావు, రాజాన బుజ్జి, పెంటకోట అప్పలనాయుడు, పల్లెల ప్రకాష్, దొడ్డి వరహా, పీఏసీఎస్ అధ్యక్షులు టెక్కలి వీరకొండలరావు, వైసీపీ నాయకులు దాసరి అప్పారావు, మొల్లేటి శంకరరావు, సర్పంచ్‌లు అప్పికొండ సన్యాసిరావు, జాజుల వెంకటరమణ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. అలాగే మండల రేషన్ డీలర్ల అసోషియేషన్ తరఫున అసోయేషన్ అధ్యక్షుడు కూనపల్లి రామ్మోహనరావు, డీలర్లు ఎంపీపీని అభినందించిన వారిలో ఉన్నారు.



ఎంపీపీ గౌరీలక్ష్మిని అభినందిస్తున్న ప్రసాద్ తదితరులు

ఘనంగా భీష్మ ఏకాదశి పూజలు



కనిష్కను సన్మానిస్తున్న దృశ్యం

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్:
భీష్మ ఏకాదశి సందర్భంగా పట్టణంలోని గాంధీనగరం, అంజయ్యకాలనీ, శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం స్వామివారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు రేజేటి చక్రవర్తి అధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో తెల్లవారు నుంచి స్వామి వారికి సహస్ర నామాలతో అభిషేకాలు, పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం విశాఖపట్టణంకు చెందిన వై.కనిష్క ఆలపించిన అన్నమాచార్యుల కీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో కీర్తనలు అనంతరం ఆమెను శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మధ్యాహ్నం నాలుగువేల మందికి అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గాంధీనగరం వెంకటేశ్వరస్వామి భక్త బృందం, ఆలయ ధర్మకర్తలు, పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి



ప్రచారం చేస్తున్న దివ్యాంగులు


రావికమతం, న్యూస్‌లీడర్: నేడు జరగబోయే పల్స్‌పోలియో కార్యక్రమంలో 5 సంవత్సరాలలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయాలని రావికమతం మండలం మేడివాడకు చెందిన శాంతి దివ్యాంగుల స్వయం సహాయక సేవా సంఘం అధ్యక్షులు రావి ప్రసాద్ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. పోలియో వలన వచ్చే అనార్ధలను వివరిస్తూ మండల పురవీధుల్లో తిరుగుతున్నాడు. సైకిల్‌కు బ్యానర్‌ను కట్టి డప్పు వాయిద్యాలతో ప్రచారం చేయడం విశేషం. తన పరిస్థితి ఎవరికి రాకూడదన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

బుచ్చెయ్యపేటలో.. ఆదివారం నిర్వహించే పల్స్‌పోలియోను విజయవంతం చేయాలని శనివారం వడ్డాది, బుచ్చెయ్యపేటలలో విద్యార్థులు, వైద్యసిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చెయ్యపేటలో స్థానిక పిహెచ్‌సీ వైద్యాధికారి విజయశాంతి మాట్లాడుతూ తమ పిహెచ్‌సీ పరిదిలో 2409 మంది చిన్నారులకు పోలియోచుక్కలు వేయాల్సి ఉందన్నారు. తల్లి దండ్రులు బాధ్యతగా తమ సమీపంలోని పోలియో కేంద్రాలలో చిన్నారులు విధిగా పోలియోచుక్కలు వేయిం చాలన్నారు. పల్స్‌పోలియో విజయవంతానికి అందరూ సహకరించాలన్నారు.వడ్డాది వైద్యాధికారి కె.ఎం.నాయుడు,ఎంఈఓ కె.ఏ.సత్యనారాయణ, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో.. మండల కేంద్రం అచ్యుతాపురం కూడలిలో దివ్యాంగుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్ విద్యార్థులు ర్యాలీగా వచ్చి శనివారం మానవహారం నిర్వహించారు. జీవితానికి రెండు పోలియో చుక్కలు అనే నినాదాలతో ఈ నెల 28న ఆదివారం పోలియో చుక్కలు అందరూ తప్పనిసరిగా వాడాలని, ఈ రెండు చుక్కలు మనిషి జీవితాన్ని మార్చుతుందని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్నాయక్ జడ్పీ స్కూల్ ఉపాధ్యాయులు మండల ఎంపీపీ రమేష్‌కుమార్ శంకరం సతీష్ పాల్గొన్నారు.

నాతవరంలో.. నేడు జరగబోయే పల్స్‌పోలియో కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నాతవరం పిహెచ్‌సి వైద్యాధికారి అనూషరావు, గునుపూడి పిహెచ్‌సి వైద్యాధికారి సుధారాణి తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. నాతవరం పిహెచ్‌సి పరిధిలో ఒకటి నుంచి ఐదేళ్ల లోపు వయసు ఉన్న 1985 మంది చిన్నారులకు పోలియో చుక్కల మందు వేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం 29 కేంద్రాల్లో 116 మందిని నియమించామని చెప్పారు. గునుపూడి పిహెచ్‌సి పరిధిలో 2,477 మంది చిన్నారులకు పోలియో చుక్కల మందు వేసేందుకు 24 కేంద్రాల్లో 96 మంది సిబ్బందిని నియమించామని చెప్పారు.

ఓడీఎఫ్ గ్రామాల సర్పంచ్‌లకు, అధికారులకు అవార్డులు



అవార్డులు అందుకున్న అధికారులు, సర్పంచ్‌లు

మునగపాక, న్యూస్‌లీడర్:
మండలంలోని ఓడీఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దిన నాగులాపల్లి, టి.సిరసపల్లి పంచాయతీల సర్పంచ్‌లైన యల్లపు వెంకటభాస్కరరావు, మద్దాల ధనలక్ష్మి, రాజేశ్వరిలతో పాటు ఎంపీడీవో డి.శాంతలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి హైమ, ఏఈవో జోగమాంబలు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ చేతులమీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ మేరకు అవార్డులు అందుకున్న అధికారులను, సర్పంచ్‌లను పలువురు అభినందించారు.

రాయల్టీ చెల్లించకుంటే వాహనాలు సీజ్

తహసీల్దార్ అప్పలనాయుడు

రోలుగుంట, న్యూస్‌లీడర్: మైనింగ్ నిబంధనల ప్రకారం మండలంలోని ప్రతీ స్టోన్ క్వారీ, మెటల్ క్వారీ యాజమానులు విధిగా ప్రతి లోడింగ్‌కు రాయల్టీ చెల్లించాలని, లేకుంటే వాహనాలు సీజ్ చేస్తామని తహసీల్దార్ పెంటకోట అప్పలనాయుడు హెచ్చరించారు. తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పలు క్వారీలు, క్రషర్ల యాజమానులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీని ఎగ్గొడుతున్నారని, వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కొంత మంది అమ్మోనియం, నైట్రేట్ పౌడర్‌లను ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి రవాణా చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి వారు పట్టుబడితే జైలు శిక్షేనని తెలిపారు. ఇకపై లైసెన్సు కలిగిన యాజమానులు ప్రతి ట్రాక్టర్‌కు, లారీకి విధిగా రాయల్టీ చెల్లించాలని, అలా చెల్లించనట్లుగా రసీదును డ్రైవర్ తన వద్ద ఉంచుకోవాలని అన్నారు. అలా కానీ పక్షంలో వాహనాలను సీజ్ చేస్తామని, క్వారీల మూసివేతకు కూడా వెనుకాడబోమని అన్నారు.



కూర్మన్నపాలెం ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మికి గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విశాఖ పోలీసు బ్యారెక్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ చేతులమీదుగా ఉత్తమ పోలీసు అధికారిగా మెరిట్ సర్టిఫికేట్‌ను అందుకున్నారు.
(న్యూస్‌లీడర్, అనకాపల్లిటౌన్)

ముస్తాబవుతున్న ఆర్ఈసీఎస్ ప్రాంగణం

కశింకోట, న్యూస్‌లీడర్:
కశింకోట ఆర్ఈసీఎస్ ప్రాంగణం పర్సన్ ఇన్‌ఛార్జిగా మలసాల రమణారావు ప్రమాణ స్వీకారోత్సవానికి ముస్తాబైంది. ప్రాంగణమంతా రమణారావుకు స్వాగతం పలుకుతూ భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. సంస్థ పరిధిలో పార్టీ నాయకులు తరలి రావాలని రమణారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు పీలా గోవింద సత్యనారాయణ, బండారు సత్యనారాయణమూర్తి, కేవీఎస్ఎన్ రాజు తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేసారని తెలిపారు.

న్యాయస్థానాల భవన సముదాయం ప్రారంభం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం, న్యూస్‌లీడర్:
విశాఖ జిల్లా నర్సీపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన న్యాయ స్థానముల భవన సముదాయాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.వి నాగార్జున రెడ్డి శనివారం ప్రారంభించారు. 3 కోట్లతో నిర్మించిన ఈ సముదాయంలో మున్సిఫ్ కోర్టు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టులను ఈ సముదాయం చేర్చారు. విశాఖ జిల్లా న్యాయమూర్తి పివి జోతిర్మయి కార్యక్రమాన్ని తన ప్రసంగంతో ప్రారంభించారు. న్యాయమూర్తి నాగార్జున రెడ్డి నిజాయితీ కి నిలువుటద్దం అని అన్నారు. అయేషా మీరా హత్య కేసులో పునర్విచారణకు ఆదేశించింది సత్యంబాబు నిర్దోషి గా ధృవీకరించారని, రెవెన్యూ చట్టాలపై సంచలనాత్మకమైన తీర్పులను ఇచ్చిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా హైకోర్టు జస్టిస్ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ అందరిని కాపాడే న్యాయస్థానం పొరపాటున కూడా తప్పు చేయకూడదన్నారు. కేసుల పరిష్కారంలో జాప్యం జరిగితే న్యాయస్థానంపై నమ్మకం పోతుందన్నారు. కార్యనిర్వాహక వ్యవస్థ తప్పులు చేస్తే పౌరులు న్యాయవ్యవస్థను ఆశ్రయిస్తారన్నారు. కక్షిదారులు ఫీజు ఇస్తేనే న్యాయవాది బతుకుతాడన్నారు.

ప్రభుత్వ వైఖరికి నిరసనగా వైసీపీ ర్యాలీ

నర్సీపట్నం, న్యూస్‌లీడర్:
ఎన్నికల హామీని అమలు చేయని ప్రభుత్వ వైఖరికి నిరసనగా నర్సీపట్నం నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ పెట్ల ఉమాశంకరగణేష్ ఆధ్వర్యంలో నర్సీపట్నంలో శనివారం నిరసన ర్యాలీ కార్యక్రమం జరిగింది.. స్థానిక సిబిఎం కాంపౌండర్ నుంచి ఏరియా ఆసుపత్రి మీదుగా అబీద్‌సెంటర్, ఆర్డీవో కార్యాలయం నుంచి శ్రీకన్య జంక్షన్ వరకు సాగింది. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ అభివృద్ధి చేశామని చెబుకుంటున్నారు కానీ ఎక్కడ అభివృద్ధి జరిగిందీ ఏమి లేదన్నారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, వైసిపి కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గౌరీపరమేశ్వరులను దర్శించుకున్న ఫిష్ వెంకట్



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
గవరపాలెం గౌరీపరమేశ్వరుల ఉత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం సినీ నటుడు గబ్బర్‌సింగ్ వెంకట్ గౌరీపరమేశ్వరులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఆయన్ని ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, కొణతాల మురళీ కృష్ణ, పి.వి.రమణలు శాలువా కప్పి సత్కరించి గౌరీపరమేశ్వరుల చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కొణతాల అప్పలరాజు పాల్గొన్నారు.

గీత కార్మిక సంఘ ఎన్నికలు

రావికమతం, న్యూస్‌లీడర్: మండలంలో గల కొత్తకోట గీత కార్మికుల ఎన్నికలు శనివారం జరిగాయి. ఎన్నికల అధికారి జి.ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తకోట సహకార సంఘ కార్యాలయంలో జరిగాయి. కొత్తకోట, మర్రివలస, కన్నంపేట, కిత్తంపేట గ్రామాలకు చెందిన సుమారు 39 మంది ఈ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. లట్ల శివ, గుత్తర్తి నూకరాజులు పోటీ పడ్డారు. ఇరువర్గాల తమ అభ్యర్థి గెలవాలని పట్టుబట్టడంతో ఘర్షనలు చోటుచేసుకున్నాయి. ఇరువర్గాల పెద్దలు ఏకగ్రీవానికి ప్రయత్నిస్తున్నారు.